SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక — తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131


సంపుటి: 19 | సంచిక: 17 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 18 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం

2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం

భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం

.. వివరాలు 2లో



## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ

మరోమారు అక్కసు వెళ్లగక్కిన రాజగోపాల్

.. వివరాలు 2లో



## రాష్ట్రంలో గన్ కల్చర్

పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు

మాజీమంత్రి హరీష్ రావు

.. వివరాలు 3లో



## బీసీ రిజర్వేషన్ల సాధనకు

- బీసీ సంఘాలకు అన్ని పార్టీల మద్దతు
- బిజెపి లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు

# నేడు రాష్ట్ర బంద్

### సంఘీభావంగా అఖిలపక్ష, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ

**హైదరాబాద్, అక్టోబరు 17:** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, లెఫ్ పార్టీలు కూడా బంద్‌కూ మద్దతు ఇచ్చాయి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆవేదనను తెలియచేయాలని ఆర్ .కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఇప్పటికే అన్ని పార్టీలను నేరుగా కలిసి కోరారు. బిసి బంద్‌కు అందరి మద్దతు ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

మిగతా 2 లో



## ఆ పాపం బీజేపీదే

బీసీ బిల్లును అడ్డుకోవడం వల్లనే బంద్

దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

బీజేపీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్

2



## పీఎం జన్‌మన్‌లో మూడో ర్యాంకు

- అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ప్రభుత్వం తరఫున స్వీకరించిన సెక్రటరీ కోఆర్డినేషన్ గౌరవ్

04

## మారుమూల గ్రామాలకు సైతం నెట్ సేవలు

రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ బలోపేతం

కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి



న్యూఢిల్లీ : భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ

మిగతా 4 లో

## ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు

వందరోజుల ప్రణాళిక అమలుపై సమీక్ష

జాలర్లకు మేలు నిర్ణయాలపై పవన్ ఆరా



**అమరావతి :** ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.. మత్స్య సంపద పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల

మిగతా 5 లో



## 110 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

- ఆక్రమణ చెర నుంచి రక్షించిన హైడ్రా

3

## ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం



మైనింగ్‌లో శాటిలైట్, డ్రోన్ చిత్రాల ద్వారా విశ్లేషణ

వడ్డెర్లకు మైనింగ్ లీజుల విధానం సిద్ధం చేయండి

గనులు, ఉచిత ఇసుక విధానంపై సమీక్షలో చంద్రబాబు ఆదేశాలు

5

## ఆర్థిక సాయం మాత్రమే పేదరిక నిర్మూలన కాదు

ఆత్మగౌరవంతో ఎదిగేలా చేయాలి


అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంపై బాబు

5

## ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ

2

హైకోర్టుకు వివరించిన ఈసీ తరపు లాయర్



## అద్దె ఇంటి బాత్రూమ్‌లో సీక్రెట్ కెమెరా!

హైదరాబాద్‌లో షాకింగ్ ఘటన!

02





## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

ఆశన్న సహా 208 మంది మావోల లొంగుబాటు

భారీగా ఆయుధాలు అప్పగింత

వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సీఎం

**రాయపూర్ :** మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్

మిగతా 2 లో




# ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

## అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ

## మరోమారు అక్కసు వెళ్లగక్కిన రాజగోపాల్

**నల్లగొండ, అక్టోబర్ 17:** మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకున్నానని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారని మండిపడ్డారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు నియోజకవర్గంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరుతో జారీ చేసిన అంశాలపై సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఆయన స్పందిస్తూ కేవలం ప్రజలకు మేలు చేసేందుకే అని అన్నారు. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు . మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు. ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.

# అద్దె ఇంటి బాత్రూమ్‌లో సీసీ కెమెరా!



**హైదరాబాద్, అక్టోబర్17:** హైదరాబాద్ జవహర్ నగర్‌లో అద్దె ఇంటి బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు అమర్చిన ఘటన పెనుదుమారం రేపుతోంది. ఇంటి ఓనర్, ఎలక్ట్రీషియన్ కలిసి అశ్లీల వీడియోలను చూసేందుకు ప్లాన్ చేసిన తీరు టెనెంట్స్ లో ఆందోళన కలిగిస్తోంది. అద్దెకు ఇచ్చిన ఇంట్లోని బాత్‌రూం బల్బ్ హోల్డర్‌లో సీక్రెట్ కెమెరాను అమర్చాడు ఇంటి యజమాని. ఇంట్లో అద్దెకు ఉంటున్న వివాహిత స్నానం చేస్తున్న దృశ్యాలను రికార్డ్ చేశాడు. సీక్రెట్ కెమెరాను అద్దెకు ఉంటున్న వారు గుర్తించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. జవహర్‌నగర్‌లోని అశోక్ యాదవ్ ఇంట్లో దంపతులు అద్దెకు ఉంటున్నారు. ఈ నెల 4న బాత్రూంలోని బల్బ్ పనిచేయడం లేదని ఇంటి యజమానికి తెలపడంతో ఎలక్ట్రీషియన్ ద్వారా బల్బ్ రిపేర్ చేయించాడు. ఈ నెల 13న బాత్రూంలోని బల్బ్ హోల్డర్ నుంచి స్క్రూ పడిపోయిందని వివాహిత భర్త గమనించి దానిని పరిశీలించాడు. లోపల లైట్ వేసి చూడగా.. కెమెరా ఉన్న విషయం తెలిసింది. దీనిపై ఇంటి యజమానిని నిలదీయగా.. తిరిగి వారినే బెదిరించాడు. దీంతో చివరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ

## హైకోర్టుకు వివరించిన ఈసీ తరఫు లాయర్




**హైదరాబాద్, అక్టోబరు 17:** బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది విద్యాసాగర్ హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ సురేందర్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని గత విచారణ సందర్భంగా ఆదేశించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం రిజర్వేషన్లను మరోసారి ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ కూడా రాశామని.. సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి 3 వారాల సమయం కావాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టును కోరారు. ఈక్రమంలో ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు 2 వారాల గడువు ఇచ్చి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# ఆశన్న సహా 208మంది మావోయిస్టుల లొంగుబాటు

- మల్లోజుల లొంగిపోయిన మరుసటి రోజే నిర్ణయం
- ఆశన్న అసలు పేరు వాసుదేవరాలు
- స్వస్థలం ములుగు జిల్లా నర్సింగాపూర్
- 40ఏండ్లు అజ్ఞాతంలో గడిపిన ఆశన్న




**రాయపూర్, అక్టోబర్ 17:** మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహ 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

# బంద్ ఫర్ జస్టిస్.. నేడు రాష్ట్ర బంద్



మొదటి పేజీ తరువాయి

బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు కాంగ్రెస్ డెడికేషన్ కమిషన్ పెట్టి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలని ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి బీసీ బంద్‌కి మద్దతు కోరారని గుర్తుచేశారు. ఆర్. కృష్ణయ్యపై గురుత్వర బాధ్యత ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్. కృష్ణయ్య తెలంగాణలో చేసే ప్రయత్నం ఢిల్లీలో కూడా చేయాలని కోరారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లని ఆర్. కృష్ణయ్య ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. తాము కూడా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వారితో కలిసి ఢిల్లీకి వచ్చి ప్రధాని మోదీని, రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. కాంగ్రెస్ బీసీ కులగణన చేసి, 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. బీసీలకు న్యాయం చేసి బీజేపీ క్రెడిట్ తీసుకున్న తమకు నష్టం లేదని చెప్పుకొచ్చారు. కేబినెట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం తెలిపి గవర్నర్‌కి పంపించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ అంశంపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ చర్చిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వాతంత్రం ఉంటుందని ఉద్ఘాటించారు. అప్పుడప్పుడూ సమస్యలు వస్తాయని.. అవి సద్దుమనుగుతాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదని.. సమస్యలన్నీ సద్దుమనుగుతాయని తెలిపారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని, టీ కప్పులో తుఫాన్ లాంటివేనని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# బీసీ బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

## ఆర్. కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 17:** బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.



# ఆ పాపం బీజేపీదే

## బీసీ బిల్లును అడ్డుకోవడంవల్లనే బంద్

## బంద్‌కు పూర్తి బాధ్యత బీజేపీదే

## దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

## బీజేపీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్



**ఖమ్మం, అక్టోబర్ 17:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు.రాష్ట్ర బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం.

# రూ.1.40 లక్షలు

## భగ్గుమంటున్న బంగారం ధరలు

## అందనంతగా రోజురోజుకూ పెరుగుదల

## ఏకంగా 3వేలు పెరిగిన తులం బంగారం ధర

**హైదరాబాద్, అక్టోబర్ 17:** బంగారం భగభగమండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ. 1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది. ధనత్రయోదశికి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ. 3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ. 1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ. 1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ఠ స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా-అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు. అంతేకాదు, ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆరోజు బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

# పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

- సీసీఐ ద్వారా క్వింటాల్ పత్తి రూ.8,110కు కొనుగోలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్17 :** కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్వింటాల్ పత్తి రూ. 8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని.. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతోందని తెలిపారు. 22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు దళారుల చేతిలో పడి మోస పోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రమంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పదేళ్లలో కనీస మద్దతు ధర వంద శాతం పెరిగిందన్నారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయని.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# భూపరిపాలనలో మరో ముందడుగు

**ప్రతి మండలానికి లైసెన్స్‌డ్ సర్వేయర్లు**

**రేపు సీఎం చేతులమీదుగా లైసెన్సుల పంపిణీ**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**హైదరాబాద్, అక్టోబర్ 17 :** తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి, రాష్ట్రంలో భూములకు సంబంధించిన అనేక పంచాయితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఇప్పటికే గ్రామపాలనాధికారులు ( జీపీవో)ను అందుబాటులోకి తీసుకురాగా తాజాగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సులభంగా భూ సేవలు అందేలా ప్రతి మండలానికి కనీసం 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. రేపు(ఆదివారం) శిల్ప కళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో భూమి సర్వే మ్యాప్‌ను జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 350 మంది సర్వేయర్లు సరిపోరని, మరికొంత మంది సర్వేయర్లు అవసరమవుతారని అన్నారు. శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూశాఖ కార్యదర్శి డిఎస్ లోకేష్‌కుమార్, సర్వే విభాగం కమీషనర్ రాజీవ్ గాంధీ హనుమంత్ తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సూచన మేరకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావడానికి దరఖాస్తులను ఆహ్వానించగా, పది వేల మంది దరఖాస్తు చేసుకోగా తొలివిడతలో 7వేల మందికి శిక్షణ ఇచ్చామని, ఇందులో 3465 మంది అర్హత సాధించారని తెలిపారు. భూ విస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు. రెండవ విడతలో మరో మూడు వేల మందికి ఆగస్టు 18వ తేదీ నుంచి శిక్షణను ప్రారంభించామని, ఈనెల 26వ తేదీన జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి 40 రోజుల పాటు అప్రంటిస్ శిక్షణ ఉంటుందని, వీరి సేవలు కూడా డిసెంబర్ రెండవ వారం నాటికి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో జీపీవోలు, ఇప్పుడు ప్రతి మండలంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు - ఈ రెండు చర్యలతో ప్రజలకు అవసరమైన భూ సంబంధిత సేవలు అందేలా వ్యవస్థను పటిష్టం చేయడమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. భూమి రికార్డులు స్పష్టంగా ఉండేలా, ప్రజలకు ఇబ్బంది లేకుండా, అవినీతి లేని సేవలు అందించడమే తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# రాష్ట్రంలో గన్ కల్చర్

**పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు**

**రాష్ట్రానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్, అక్టోబర్ 17:** రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం)తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి హయాంలోని 23 నెలల్లో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుతారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దు కోవాలన్న చందంగా.. కాంగ్రెస్ నేతలు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధుల వాటాలు సాధించామని అన్నారు. హ్యామ్ మోడల్‌పై బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుపుతామని హెచ్చరించారు. హ్యామ్ మోడల్ బోగస్ అని.. కమీషన్లు దండుకోవటానికే ఈ మోడల్ తీసుకువస్తున్నారని ఆరోపించారు. దీపావళికైనా హామీలు అమలు చేస్తారని ఎదురుచూసిన ప్రజలకు మళ్లీ నిరాశే ఎదురైందని మాజీమంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో ఫారెక్స్ సంస్థలపై ఈడీ దాడులు

**హైదరాబాద్,అక్టోబర్17:** నగరంలోని విదేశీ నగదు మార్పిడి (ఫారెక్స్) సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (అధికారులు దాడులు నిర్వహించారు. ఆర్‌బీఐ లైసెన్స్ లేకుండానే సంస్థలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులపై ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫోరెక్స్ సంస్థల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. గతంలో ఆర్‌బీఐ అధికారులు నిర్వహించిన దాడుల్లోనూ ఆయా సంస్థల్లో అవకతవకలు బయటపడ్డాయి. దీంతో ఈడీ కూడా దాడులు చేసింది. అయితే, ఆర్‌బీఐ అనుమతి లేకుండానే బోగస్ పత్రాలతో సంస్థలు నడిపిస్తున్నట్టు బయటపడింది. ప్రిజం ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విక్టరీ ఫారెక్స్, ట్రావెల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, డిజిటల్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి కొన్ని సంస్థలు... అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయని ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఆయా సంస్థలు ఫెమా నిబంధనలు ఉల్లంఘించాయని ఈడీ పేర్కొంది. ఈ మేరకు దాడుల్లో నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌లు రూ. 11.99 లక్షల నగదు, రూ. 26.77 లక్షల విదేశీ మారకం స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు.

# భూదాన్ భూములపై హైకోర్టు కీలక నిర్ణయం

**ఐఎఎస్‌లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టివేత**




**హైదరాబాద్,అక్టోబరు 17:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం భూదాన్ భూముల వ్యవహారం పై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్‌ను కొనుగోలు చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సర్వే నెంబర్ 194, 195 భూదాన్ భూమిని అక్రమంగా మ్యుటేషన్ చేసి అన్యాక్రాంతం చేశారంటూ పిటిషనర్ తరపున లాయర్ హైకోర్టు వాదించారు. అయితే పిటిషనర్ వాదనలను ధర్మాసనం ఏకిభవించలేదు. ఈ కేసులో ఇంప్లిడ్ పిటిషన్లు , ఇంటర్‌లోక్యుటరీ అప్లికేషన్ పిటిషన్లు కూడా హైకోర్టు కొట్టి వేసింది. మరోవైపు భూదాన్ భూముల వ్యవహారంలో ప్రధాన కేసు విచారణ మాత్రం కొనసాగుతూనే ఉంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో.. వారు అందులో ప్లాట్లుగా విభజించి.. విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం ప్రస్తుతం హైకోర్టు(÷గ్ర÷జీనిణజీనిజీ ఊతిణఠ అనీబీసబి) కోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు.. గతంలో ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు.




# రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

**ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా**

**హైదరాబాద్, అక్టోబరు 17:** హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ. 110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది. మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడంలేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

# అటవీ అధికారులపై గిరిజనుల దాడి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 17:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బందిపై ఆదివాసీ పోడు రైతులు శుక్రవారం వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాలైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదివాసీ పోడు రైతులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ అధికారులపై దాడి చేస్తే ఊరుకునేది లేదని ఆదివాసీ పోడు రైతులని పోలీసులు హెచ్చరించారు.

# నవీన్ యాదవ్ నామినేషన్

**యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీతో రాక**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, వివేక్**



**హైదరాబాద్, అక్టోబరు 17:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ కొనసాగుతున్నారు. ఈ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఎంఐఎం మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

# నిమ్స్‌లో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి

**ఆపరేషన్ థియేటర్‌లో విగతజీవిగా ఉండగా గుర్తింపు**

**హైదరాబాద్, అక్టోబర్ 17 :** నగరంలోని నిమ్స్ ఆసుపత్రి అనస్థీషియా వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి తీవ్ర కలకలం రేపుతోంది. మృతుడు బీఎస్సీ నర్సింగ్ చేస్తున్న నితిన్‌గా గుర్తించారు. గురువారం విధులకు హాజరైన నితిన్.. శుక్రవారం ఉదయం ఆపరేషన్ థియేటర్లో విగతజీవిగా పడి ఉన్నాడు. ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చనిపోయిన విద్యార్థి నిమ్స్‌లో న్యూరో సర్జరీ ఆపరేషన్ థియేటర్ అనస్థీషియా టెక్నీషియన్‌గా ఉన్నారు. నిమ్స్‌లోనే బీఎస్సీ నర్సింగ్ చేస్తున్నాడు. అయితే మరికొద్ది రోజుల్లో ఇంటర్నెట్ షిప్ పూర్తవుతుందనుకున్న సమయంలో నితిన్ ఇలా చనిపోవడం సహచరులను షాక్‌కు గురిచేసింది. బోరబండలోని గవర్నమెంట్ హాస్టల్లో ఉంటూ నిమ్స్‌లో నితిన్ ఇంటర్న్ షిప్ చేస్తున్నాడు. అయితే రాత్రి విధులకు హాజరైన నితిన్ అర్ధరాత్రి కనిపించకుండాపోయాడు. ఉదయానికి ఆపరేషన్ థియేటర్‌లో డోర్ వెనకాల అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. నితిన్‌ను గమనించిన హౌస్ కీపింగ్ సిబ్బంది వెంటనే నిమ్స్ సిబ్బందికి తెలియజేశారు. ఆస్పత్రి సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఘటనా స్థలి నుంచి తరలించారు. కాజ్ ఆఫ్ డెత్‌పై పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించడం మొదలుపెట్టారు. నితిన్ ఆఖరి సారిగా ఎవరితో మాట్లాడాడు అనే దానిపై అతడి ఫోన్ కాల్ డేటాను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు నితిన్ మృతిపై నిమ్స్ యాజమాన్యం కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

18-10-25 Samayam_Layout 1 10/18/2025 4:23 AM Page 4



## సంపాదకీయం



# కాంగ్రెస్ ముసుగు తొలగుతోంది!

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయలకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది దానిచుట్టూ పెనవేసుకుంటుంది. మంత్రుల అవినీతిపై ఊరూవాడా గుసగుసలు ఎక్కువయ్యాయి. బిఆర్‌ఎస్ అవినీతి గురించి తిట్టిపోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా తనమానాన తన పనులు చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇటీవల మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించారు. అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జివో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు. దీనిపై ఎంతధనం వెచ్చించారో ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు తెలియచేసి నిజాయితీ చూపాలి. ఇకపోతే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అనర్హులకు కేటాయించారంటూ పలు జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు. కిలో రూపాయికి సన్న బియ్యం దాదాపు అందరికీ ముడుతున్నాయి. అందువల్ల పంచాయితీ రావడం లేదు. దుబారాను ఎలాగూ పట్టించుకోరన్నది తేలింది. ఇకపోతే మంత్రులపై వస్తున్న అవినీతిపైనా చర్చించాలి. కానీ చెప్పడం లేదు. ఇచ్చిన హామీలంటూ అనేకం అమలు చేయలేదు. కనీసం గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రదర్శించడం లేదు. వర్షాలకు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఎక్కడా తట్టెడు మన్ను పోయడం లేదు. ఉద్యోగుల్లో అవినీతి పెరిగింది. డబ్బులు లేనిదే ఫైలు కదలడం లేదు. ఎసిబి నామమాత్రపు దాడులను ఉద్యోగులు లెక్కచేయడం లేదు. ఇక కొత్తగా కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు నడుస్తోంది.ఆమె అవినీతిలో కూరుకుపోతున్న వైనం బాహాటంగా వినవస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తున్నది. దీనికితోడు సిఎం, మంత్రులు తనపై కక్షకట్టారని కొండా దంపతులు, కుటుంబం కూడా ఆరోపిస్తోంది.తాజాగా కేబినేట్‌కు డుమ్మా కొట్టారు. మొన్నటికి మొన్న మేడారం సమీక్షకు కూడా దూరంగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి బుధవారం పరామర్శ పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరూ హాజరైనా మంత్రి కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల్లో ఆమె ప్రమేయం లేకుండా ఇన్‌చార్జి మంత్రి పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తుండటం మంత్రి సురేఖకు ఆగ్రహం తెప్పించిందని అంటున్నారు. దీనికి తోడు మేడారం టెండర్ల లీకు వ్యవహారంలో సురేఖ ఓఎస్డీ సుమంత్ పాత్ర ఉన్నదనే అనుమానంతో ప్రభుత్వం ఆయనను ఆ పోస్టు నుంచి తొలగించింది. సుమంత్ కొండా సురేఖ నివాసంలోనే ఉన్నారన్న సమాచారంతో బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లారు. ఈ పరిణామాలన్నింటి వెనుక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారని కొండా సురేఖ కుమార్తె సుస్మితాపటేల్ ఆరోపించారు. ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యల నుంచి ఆమె ఓఎస్డీ తొలగింపు వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అయితే, ప్రతి ఘటనను తనకు అనుకూలంగా మలచుకున్న కొండా సురేఖ ఈసారి మాత్రం తమను 'రెడ్డి' సామాజికవర్గం టార్గెట్ చేసిందని ఆరోపిస్తున్నారు. మంత్రుల మధ్య వివాదాలు, కొండా సురేఖ వర్సెస్ పొంగులేటి, మేడారం టెండర్లు.. ఇలా కొన్నిరోజులుగా బయటికి వచ్చినవన్నీ కొన్ని మాత్రమే. కానీ, తెరవెనక అవినీతి అనకొండలు ఉన్నట్టు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంతో బయటపడింది. మేడారం టెండర్ల నేపథ్యంలో మంత్రుల మధ్య విబేధాలు బయటపడినట్టు కనిపిస్తున్నా..ఈ వ్యవహారం కొండా సురేఖ చుట్టే తిరిగిందని ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లాలోని సున్నపురాయి గనులను నిబంధనలకు విరుద్ధంగా రెండు సిమెంటు కంపెనీలకు కట్టబెట్టడంతో వచ్చిన ముడుపుల వ్యవహారమని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇకపోతే దక్కన్ సిమెంట్ కంపెనీపై అక్రమ మైనింగ్ వ్యవహారంలో భారీ జరిమానా పడినట్టు సమాచారం. మైనింగ్‌లో గనులతో పాటు అటవీ శాఖకు కూడా సంబంధం ఉంటుంది. కంపెనీల వ్యవహారంపై కొంతకాలం కిందట మంత్రి కొండాకు ఉప్పందడంతో ప్రత్యేక దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది. ఈక్రమంలోనే సుమంత్ రంగంలోకి దిగి కంపెనీతో డీల్‌కు ప్రయత్నించాడనే ఆరోపణలున్నాయి. ఈ పరిణామాల వల్లే మేడారం పనుల్లో సురేఖను దూరం పెట్టడం, ఓఎస్డీని తొలగించి మంగళవారం రాత్రి కొండా నివాసానికి పోలీసులను ఉసిగొల్పినట్టు స్పష్టమవుతున్నది. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం ఒక్కటే కనిపిస్తున్నా అనేక విధాలుగా అవినీతి గుప్పుమంటోంది. కెసిఆర్‌ను తిట్టిపోస్తూ ...వీరు కూడా అలాగే తయారయ్యారన్న ప్రచారం సాగుతోంది. పనులకు, బిల్లులకు పర్సెంటీజుల లేనిదే రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ అవినీతి ఎప్పటికైనా బద్దలు కాక తప్పదని బిఆర్‌ఎస్ ధీమాగా ఉంది. తమ అవినీతి వ్యవహారం ఇక బయటకు రాదన్న భరోసా కూడా ఉంది.

# అఫ్గాన్, భరత్‌తో ఏకకాలంలో యుద్ధం చేస్తాం

- మరోమారు మాటలు తూలిన పాక్ రక్షణ మంత్రి



**ఇస్లామాబాద్, అక్టోబర్ 17:** ఆపరేషన్ సిందూర్‌లో చావుదెబ్బతిన్నా పాక్ బుద్ధి మారడం లేదు. ప్రేలాపనలు ఆగడగం లేదు. అఫ్గాన్‌తో సరిహద్దె సమస్య, భారత్‌కు అఫ్గాన్ చేరువ కావడాన్ని పాక్ జీర్ణించుకోవడం లేదు. అవసరమైతే ఈ రెండు దేశాలతో ఏకకాలంలో యుద్ధం చేస్తామని మరోమారు పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాటలు తూలారు. ఈ రకంగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనకు దిగింది. అఫ్గానిస్థాన్ మనకు దగ్గరవడం జీర్ణించుకోలేక అక్కసు వెళ్లగక్కుతోంది. సరిహద్దు వెంట భారత్ డర్టీ గేమ్స్ ఆడేందుకు అవకాశాలున్నాయని దాయాది రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ నోటికొచ్చినట్లు వ్యాఖ్యలు చేశారు. తాలిబన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు నెలకొన్న వేళ..ఖ్వాజా ఆసిఫ్ ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌తో కూడా సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రమైతే ఎలా? అని మంత్రికి ప్రశ్న ఎదురుకాగా...అవును.. దానిని కొట్టిపారేయలేం. ద్విముఖ యుద్దానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉంది. అందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి. వాటి గురించి నేను చర్చించను అని చెప్పనంటూ భారత్ గురించి నోరుపారేసుకున్నారు. అలాగే తమ దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ శరణార్థులను లక్ష్యంగా చేసుకున్నారు. వారివల్ల పాక్‌కు ఎలాంటి ఉపయోగం లేకపోగా.. వారు ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారు. పాక్‌లో అక్రమంగా నివసిస్తోన్న వారిని గుర్తిస్తున్నాం. వారు వెంటనే మా దేశాన్ని వీడాలని వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాలు పలుచోట్ల పరస్పరం దాడులకు దిగిన సంగతి తెలిసిందే. దాంతో ఇరువైపులా ప్రాణనష్టం సంభవించింది. పాక్‌పై దాడులు ప్రారంభమైనపుడు అఫ్గాన్ విదేశాంగ మంత్రి దిల్లీలోనే ఉన్నారని, భారత ఆదేశాల మేరకే తమపై దాడులు జరిగాయని పాక్ ఆరోపిస్తోంది. భారత్ తరఫున అఫ్గానిస్థాన్ తమపై పరోక్షయుద్ధం చేస్తోందని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఆరోపణలు చేశారు. వీటికి భారత్ ప్రభుత్వం గట్టిగా కౌంటర్ ఇచ్చింది. పాక్ ఉగ్రవాద సంస్థలకు ఆతిథ్యమిచ్చి వారి కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగువారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటు. అఫ్గానిస్థాన్ తన సొంత భూభాగాలపై సార్వభౌమత్వాన్ని చెలాయించడం పాక్‌కు కోపం తెప్పిస్తోందని భారత విదేశాంగశాఖ మండిపడింది.

# తిరుమల లడ్డూ ధరల పెంపు అబద్ధం

**కొందరు కావాలనే అసత్యప్రచారాలు**

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**



**తిరుమల, అక్టోబరు 17:** శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అబద్దాలు ప్రచారం చేయడంపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే కుట్రతో ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేయడం తగదన్నారు. లడ్డూ ప్రసాదం ధరల పెంపు వార్తలు పూర్తి అసత్యాలని, ఆధారాలు లేనివని ఆయన ఖండించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం ధరలను పెంచుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. శ్రీవారి లడ్డూ ధరలను పెంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. లడ్డూ ధరల పెంపు వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలనే కొన్ని ఛానళ్లు పని గట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మారుమూల గ్రామాలకు సైతం నెట్ సేవలు

**రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ బలోపేతం ● కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఖర్చులు ఎక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉండే పోస్టల్ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే కాలంలో పోస్టల్ సంస్థను ఆదాయం అందించే సంస్థగా తీర్చిదిద్దుతామని పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు.ప్రస్తుతం గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటైన తర్వాత చాలా సంస్థలు ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయని వివరించారు. బెంగళూర్ లాంటి ప్రాంతాల్లో ఒక ఎకో సిస్టం ఏర్పాటైందని.. ఆ ప్రాంతంతో విశాఖపట్నానికి పోలిక అవసరం లేదని స్పష్టం చేశారు. పోస్టల్, బీఎస్ఎన్ఎల్, తదితర సంస్థలను కామన్ మ్యాన్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచడానికి దాదాపుగా 20 వేల కొత్త సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వినియోగదారుల భద్రత కోసం సంచార్ సాతి యాప్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. టెలికాం వినియోగదారులన్న ÷నాన్షియల్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

**తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం**

**2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం**

**భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం**



**వాషింగ్టన్, అక్టోబర్ 17:** ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన ప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ-పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు. ఈ తరహా ఆంక్షలపై ఎన్నారైలు మండిపడుతున్నారు.




# పీఎం జన్‌మన్‌లో తెలంగాణకు మూడో ర్యాంకు

**అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**ప్రభుత్వం తరఫున స్వీకరించిన సెక్రటరీ కోఆర్డినేషన్ గౌరవ్**

**ఢిల్లీ, అక్టోబర్ 17 :** ప్రధాన మంత్రి జన్జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో తెలంగాణ రాష్ట్రం ఉత్తమ ప్రతిభ కనబర్చి.. అవార్డులు సాధించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా తెలంగాణ ప్రభుత్వం తరఫున సెక్రెటరీ కోఆర్డినేషన్ డా. గౌరవ్ ఉప్పల్ అవార్డులను స్వీకరించారు. అక్టోబర్ 17న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఆది కర్మయోగి జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జన్‌మన్, ఆది కర్మయోగి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామ స్థాయి అధికారులను రాష్ట్రపతి సత్కరించారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ జాతీయ స్థాయి సన్మాన కార్యక్రమం జరిగింది. గిరిజన సాధికారత కార్యక్రమాలు - పీఎం-జన్‌మన్, ఆది కర్మయోగి అభియాన్, జనభాగిరధి, ధర్తి ఆబా జన్ భగీదరి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మంత్రిత్వ శాఖలు, అధికారులకు భారత రాష్ట్రపతి అవార్డులను ప్రదానం చేశారు. ప్రధాన మంత్రి జన్జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో తెలంగాణ ఉత్తమ పనితీరు కనబరిచింది. జాతీయ ర్యాంకింగ్‌లో 3వ స్థానంలో నిలిచింది. ముఖ్యంగా గిరిజన సమూహాలకు న్యాయం చేయడం, వారు నివసించే ప్రాంతాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేసి.. మూడో స్థానంలో నిలిచింది. అలాగే.. తెలంగాణలోని గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మ పి.విని సూపర్ కోచ్‌లు/రాష్ట్ర మాస్టర్ ట్రైనర్‌లలో ఒకరిగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.గౌరవ్ ఉప్పల్ తో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు జితేష్ వీ పాటిల్, వెంకటేశ్ ధోత్రే, ఆదిలాబాద్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మత్, ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, ట్రైబల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌డైరెక్టర్ సముజ్వల పాల్గొన్నారు.

**బెస్ట్ పెర్ఫార్మర్స్ స్క్రీన్ డిస్‌ప్లే..**

1. ఆదికర్మయోగి అభియాన్ - ఆదిలాబాద్, నల్గొండ, ములుగు, కొత్తగూడెం
2. ఉత్తమ ప్రదర్శన సూపర్ కోచ్/రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ - డాక్టర్ కీర్తి
3. ధార్తీ అభా జనభాగిదారి అభియాన్ - ఆదిలాబాద్, ఆసిఫాబాద్

# ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం



**అమరావతి:** రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని.. రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20-30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. వడ్డెర్లకు మైనింగ్ లీజుల కేటాయింపు అంశంపై విధానాన్ని తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వడ్డెర్లు, సొసైటీలకు 15 శాతం మేర గనుల్లో రిజర్వేషన్ కల్పించే అంశాన్ని వచ్చే కేబినెట్ లో చర్చించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపోందించాలని సీఎం స్పష్టం చేశారు. సీనరేజి, ప్రీమియం మొత్తాల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని ఆదేశించారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు. రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. అనలటిక్స్ ను వినియోగించుకుని జరిగిన తవ్వకాలను అంచనా వేయాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్ తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ముడి ఇనుము ఖనిజం సరఫరా పై కూడా అధ్యయనం చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సీజన్ కోసం 66.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని.. ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోనూ 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక లభ్యత జరగాలని అన్నారు. ఇసుక లోడింగ్ తో పాటు రవాణాకు అతితక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక లభ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలని సీఎం అన్నారు. ఈ సమీక్షకు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ఉన్నతాధికారులు ముఖేష్ కుమార్ మీనా, ప్రవీణ్ కుమార్, ఆర్టీజీఎస్ అధికారులు హాజరయ్యారు.

# ఆర్థిక సాయం మాత్రమే పేదరిక నిర్మూలన కాదు

**అమరావతి :** పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదని... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సంధ్బంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచి పనిచేస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది. 16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 207 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నాం. 'దీపం 2.0' పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేశాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి-4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పీ-4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.

# ప్రధాని పర్యటన విజయవంతం

## అధికారులను అభినందించిన సిఎం చంద్రబాబు

**అమరావతి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన విజయవంతమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రులు, వివిధ శాఖల అధికారులను సీఎం చంద్రబాబు అభినందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ప్రధాని నాలుగోసారి పర్యటించారని తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని వివిధ కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లాలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ఉద్ఘాటించారు. ఈ సభ మంచి మెసేజ్ ఇచ్చిందని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ పర్యటనలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేశారని ప్రశంసించారు. ప్రధాని మోదీ సైతం పర్యటనను ఎంతో ఆస్వాదించారని పేర్కొన్నారు. శ్రీశైలం మల్లన్న ఆలయ దర్శనంపై ప్రధాని ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ప్రధాని మోదీ సైతం సూపర్ జీఎస్టీ కార్యక్రమాలను అభినందించారని తెలిపారు. జీఎస్టీపై నెల రోజులపాటు చేసిన కార్యక్రమాలపై సమగ్రంగా ఒక పుస్తకాన్ని ప్రచురించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# తిరుమల లడ్డూ ధరల పెంపు అబద్ధం

మొదటి పేజీ తరువాయి

ఖండించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం ధరలను పెంచుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. తిరుమల లడ్డూను పెంచేందుకు టీటీడీ ప్రయత్నాలు చేస్తోందంటూ వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ప్రచారంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ... ధరల పెంపుపై క్లారిటీ ఇచ్చారు. శ్రీవారి లడ్డూ ధరలను పెంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. లడ్డూ ధరల పెంపు వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలనే కొన్ని ఛానళ్లు పని గట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ ధరల పెంపు అంటూ నిరాధార వార్తలను ప్రసారం చేస్తున్నారని అన్నారు. టీటీడీపై కొన్ని ఛానళ్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. లడ్డూ ధరలను పెంచే ఉద్దేశం టీటీడీకి లేదని స్పష్టం చేశారు. టీటీడీ, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు.

# తిరుమల పరకామణి చోరీ కేసు

**అమరావతి :** తిరుమల పరకామణి చోరీ కేసుపై టిటిడి తీరుపై ఏపీ హైకోర్టు మరోమారు అసహనం వ్యక్తం చేసింది. శుక్రవారం దీనిపై హైకోర్టులో విచారణ జరిగింది. సీజ్ చేసిన ఫైళ్లు, ప్రాథమిక దర్యాప్తు నివేదికను ఉన్నత న్యాయస్థానానికి సీఐడీ సమర్పించింది. ఈ ఘటనపై కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తితిదే ఈవోపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తితిదే అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. ఈ నెల 27న ఈవో న్యాయస్థానం ముందు హాజరు కావాలని ఆదేశించింది. లేని పక్షంలో రూ.20 వేల జరిమానా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. ఘటనపై కౌంటర్ దాఖలు చేసేందుకు తితిదే సమయం కోరింది. ఇందుకు సమయమిస్తూ విచారణను ఉన్నత న్యాయస్థానం ఈ నెల 27కు వాయిదా వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో తిరుమల పరకామణిలో చోరీ కేసు నమోదైంది. ఈ ఘటనపై 2023లోనే తితిదే విజిలెన్స్‌కు ఫిర్యాదు అందింది. ఉద్యోగి రవికుమార్ పెద్దఎత్తున పరకామణిని కొల్లగొట్టారని అందులో పేర్కొన్నారు. దీనిపై అప్పటి తితిదే అధికారులు సమగ్ర దర్యాప్తు జరపకుండా లోకాయుక్తతో రాజీ చేయించారు. శ్రీనివాసులు అనే వ్యక్తి పిటిషన్ వేయడంతో హైకోర్టు విచారణకు స్వీకరించింది. మరోవైపు దీనికి సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం సీఐడీ విచారణకు ఆదేశించింది. దీంతో పరకామణిలో దస్త్రాలను సీఐడీ సీజ్ చేసింది.

# 19న విడుదల కానున్న టీటీడీ జనవరి కోటా

## ఆర్జిత సేవలకు ఆన్‌లైన్ లో విడుదల

**తిరుమల :** వచ్చే ఏడాది జనవరి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల కోటా టికెట్లు, అంగ ప్రదక్షిణ టోకెన్లను ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబర్ 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందినవారు అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవా టికెట్లను ఈనెల 23న ఉదయం పది 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు టిటిడి ప్రకటించింది. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా కూడా 23 మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్ అందుబాటులో ఉండనుంది. శ్రీవాని ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 11 గంటలకు, వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్ల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు.

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. శ్రీవారి ఆర్జిత, దర్శన టికెట్లను వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తితిదే ఓ ప్రకటనలో తెలిపింది.

# ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు



మొదటి పేజీ తరువాయి

సమస్యలపై శుక్రవారం పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), విశాఖపట్నం శాస్త్రవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ చర్చించారు. మత్స్యకారుల్లో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించడానికి గల అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు తమ సమస్యలని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి వందరోజుల ప్రణాళిక చేపట్టారు. ఈ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలని అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం, తదితర అంశాలపై విశాఖపట్నం సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. యన సూచనలను అమలు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌కి పవన్ కల్యాణ్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో యువతకు భాగస్వామ్యం

**అమరావతి :** రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 'సేనతో సేనాని - మన నేల కోసం కలిసి నడుద్దాం' అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుందని తెలిపారు. మార్పు కోరుకుంటే రాదని.. మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుందని ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు ఖీఖీ కోడ్ స్కాన్ చేసి, లేదా లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# మారుమూల గ్రామాలకు సైతం నెట్ సేవలు

మొదటి పేజీ తరువాయి

మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఖర్చులు ఎక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉండే పోస్టల్ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే కాలంలో పోస్టల్ సంస్థను ఆదాయం అందించే సంస్థగా తీర్చిదిద్దుతామని పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు.ప్రస్తుతం గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటైన తర్వాత చాలా సంస్థలు ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయని వివరించారు. బెంగళూర్ లాంటి ప్రాంతాల్లో ఒక ఎకో సిస్టం ఏర్పాటైందని.. ఆ ప్రాంతంతో విశాఖపట్నానికి పోలిక అవసరం లేదని స్పష్టం చేశారు. పోస్టల్, బీఎస్ఎన్ఎల్, తదితర సంస్థలను కామన్ మ్యాన్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచడానికి దాదాపుగా 20 వేల కొత్త సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వినియోగదారుల భద్రత కోసం సంచార్ సాతి యాప్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. టెలికాం వినియోగదారులను ÷నాన్షియల్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# క్యూఆర్ కోడ్ ఒక డ్రామా

మొదటి పేజీ తరువాయి

కప్పిపుచ్చుకునేందుకే ఈ నాటకాలకు తెరలేపారని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని విమర్శించారు. మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ విధానాన్ని తామే కనిపెట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వ హయాంలోనే ఫ్యాక్టరీ నుంచి వచ్చే ప్రతి మద్యం బాటిల్‌కు క్యూఆర్ కోడ్ ఉండేదని గుర్తుచేశారు. "మీరు అధికారంలోకి రాగానే ఆ విధానాన్ని ఎందుకు తొలగించారు? ఇప్పుడు మీ మద్యం దందాలు కుళ్లి కంపు కొడుతుంటే, కల్తీ వ్యాపారం చేయిదాటిపోతుంటే మళ్లీ అదేదో ఘనకార్యంలా ఎందుకు తెరపైకి తెస్తున్నారు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. గత 17 నెలలుగా రాష్ట్రంలో టీడీపీ నేతలే లిక్కర్ షాపుల నుంచి బెల్ట్ షాపుల వరకు నకిలీ మద్యాన్ని జోరుగా సరఫరా చేశారని పేర్ని నాని సంచలన ఆరోపణలు చేశారు. వాటాల పంపకంలో తేడాలు రావడంతోనే ఈ వ్యవహారం మొత్తం బట్టబయలైందని అన్నారు. కలెక్టర్ల సమావేశంలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రాష్ట్రంలో బెల్ట్ షాపులు ఉన్నాయని అంగీకరించారని తెలిపారు. నకిలీ మద్యం కేసులో అరెస్టులు, నిందితుల స్టేట్‌మెంట్లు మొత్తం ఒక మ్యాచ్ ఫిక్సింగ్ అని ఆయన ఆరోపించారు. "ప్రధాన నిందితుడిగా చెబుతున్న జనార్దన్‌ను పెళ్లికి వస్తుంటే రిసీవ్ చేసుకున్నట్లుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత అతనితో 'వైసీపీ హయాం నుంచే చేస్తున్నా' అని ఓ వీడియో స్టేట్‌మెంట్ ఇప్పించి, కథను మాజీ మంత్రి జోగి రమేశ్ వైపు తిప్పేందుకు సిగ్గులేకుండా ప్రయత్నిస్తున్నారు" అని మండిపడ్డారు. ఈ కేసులో జయచంద్రారెడ్డి, సురేంద్రనాయుడు వంటి వారిని ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. సోషల్ మీడియా పోస్టులు పెడితే రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చే ప్రభుత్వం, ఈ కేసులోని నిందితులకు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఆర్భాటంగా ప్రకటించిన 99 రూపాయలకే మద్యం హామీని ఎందుకు అటకెక్కించారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

18-10-25 Samayam_Layout 1 10/18/2025 4:23 AM Page 6



## విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు.



**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ అక్టోబర్ 17 :** మేడ్చల్ జిల్లా : కీసర పోలీస్ స్టేషన్ పరిధి రాంపల్లి లో రామాలయం వద్ద ఉన్న హనుమాన్ విగ్రహం గాధ ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.సంఘటన స్థలానికి చేరుకున్న కీసర పోలీసులు.చుట్టుపక్కల ఉన్న సి సి టివి కెమెరాలు పరిశీలిస్తున్న పోలీసులు.వెంటనే విచారణ జరిపించి ధ్వంసం చేసినవారిని కటినంగా శిక్షించాలి అని గ్రామస్థులు కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో BRS శ్రేణులకు మార్గనిర్దేశం చేసిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే



**మేడ్చల్ మల్కాజ్‌గిరి సమయం న్యూస్ అక్టోబర్ 17:** జూబ్లీహిల్స్, శ్రీనగర్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో కీలక సమావేశం ఈరోజు జూబ్లీహిల్స్, శ్రీనగర్ ప్రాంతంలో నిర్వహించబడింది. పోలింగ్ బూత్ నంబర్లు 303 నుండి 310 పరిధిలోని బూత్ ఇన్చార్జిలతో జరిగిన ఈ సమావేశానికి మల్కాజ్ గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా సోమాజిగూడ డివిజన్ క్లస్టర్ పరిధిలోని నాయకులతో చర్చించి, ఉపఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించేందుకు కార్యాచరణ రూపకల్పన, ప్రచార వ్యూహాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.పార్టీ ఘనవిజయానికి ప్రతినిధులంతా ఏకతాటిపై పని చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నాయకులు హైలైట్ చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మన్నే కవిత గోవర్ధన్ రెడ్డి, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, మురుగేష్, జేఏసి వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి, చిన్న యాదవ్, శివ గౌడ్, జనార్ధన్, సంపత్ యాదవ్ మరియు స్థానిక బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

- రెండు,మూడు రోజుల కంటే ఎక్కువగా
- ఉండే జ్వరాలను నిర్లక్ష్యం చేయొద్దు -డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు





**దుద్యాల మండలం అక్టోబర్,17(సమయం న్యూస్) :** కొడంగల్ గాయత్రి నర్సింగ్ హోమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని చెట్టుపల్లి తండా, బోలి బాయ్ తండా లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికిపైగా ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు మరియు కన్నోజు గోవర్ధనాచారీ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి బీపీ, చేపట్టి రోగనిర్ధారణ చేశారు. అనంతరం డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాణాంతక జ్వరాలపై అవగాహన కల్పించారు. రెండు, మూడు రోజుల కంటే ఎక్కువగా ఉండే జ్వరాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.వైరల్ ఫీవర్ల కారణంగా శరీరంలోని ఇతర అవయవాలు కూడా దెబ్బతింటున్నాయని తెలిపారు. జ్వరానికి సొంత వైద్యం చేయకుండా రక్త పరీక్షలు చేయించుకొని వైద్యుడితో చికిత్స పొందాలని వెల్లడించారు.గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహి%శీ%చి నట్లు తెలిపారు.కొడంగల్ లోని గాయత్రి నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ శిబిరంలో రమేష్ నాయక్, రాజేందర్, రమేష్ చేవహన్ గోపాల్ శంకు, తదితులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బీసీ బాలికల వసతిగృహంలో హెల్త్ చెకప్



**కొడంగల్ మున్సిపాలిటీ (మం)అక్టోబర్,17(సమయం న్యూస్):** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం యందు శుక్రవారం హెల్త్ చెకప్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగానే సి పి ఆర్ గురించి విద్యార్థినిలకు డాక్టర్ నిఖిల విద్యార్థినిలతో స్వయంగా సిపిఆర్ ను డెమో చేయించడం,సీపీఆర్ పై అవగాహన కల్పించాడం జరిగింది.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి నిర్మల, సిబ్బంది ఆశ వర్కర్లు ఏఎన్ఎం పాల్గొన్నారు

# బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

- మహిళల భద్రత కు అండగా "షీ"టీమ్
- పరిగి సబ్ డివిజన్

**"షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు**










**పరిగి మున్సిపాలిటీ(మం) అక్టోబర్ 17 (సమయం న్యూస్)** మహిళల భద్రత కోసమే "షీ"టీమ్ నిరంతరం పని చేస్తుందని పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు తెలిపారు.వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధి గడిసింగాపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు జంప్లా, ఉపాధ్యాయులతో పాటు "షీ" టీమ్ సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## వర్గల్ విద్యార్థుల క్షేత్ర పర్యటన



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 17 :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటన లో భాగంగా ములుగు మండలం లోని క్షీరసాగర లో ఉన్న హంస హోమియోపతి మెడికల్ కళాశాల ను సందర్శించారు. 5 వ తరగతి లో పరిసరాల విజ్ఞానం సబ్జెక్ట్ లోని మన శరీరం లోని బాహ్య అవయవాలు మన శరీరం లోని వ్యవస్థలు అనే పాఠ్యాంశాలలోని ముఖ్య అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా కళాశాలకు వెళ్లిన విద్యార్థులు అక్కడి ప్రొఫెసర్ లు వైద్య విద్యార్థుల సహాయం తో అన్ని విభాగాలకు మరియు ప్రయోగ శాలకు వెళ్లి శరీరం లోని అన్ని భాగాలను ప్రత్యక్షంగా చూసి వాటి విధులు,బాల్యం నుండి అవయవాలు ఎదిగే క్రమం గురించి తెలుసుకొన్నారు.విద్యార్థులు తరగతి గదిలో ఉండి నేర్చుకునే విధానం కంటే ఇలా ప్రత్యక్షంగా చూడడం వల్ల ఎక్కువ నేర్చుకునే అవకాశం ఉంటుంది అని ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకయ్య, రజని, మల్లికార్జున్ పాల్గొన్నారు

## గజ్వేల్ బాలికల బాలుర హబ్ లను సందర్శించిన బిజెపి మండల అధ్యక్షుడు



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 17 :** గజ్వేల్ లో ఉన్న బాలికల బాలుర హబ్ లను సందర్శించిన బిజెపి మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది హాస్టల్ వార్డెన్ లతో మాట్లాడి ప్రభుత్వం నుంచి వచ్చే మెనూ ప్రకారం భోజనాలు కల్పించాలని హాస్టల్ వార్డెన్ లకు తెలియజేయడం జరిగింది విద్యార్థుల సమస్యలను సౌకర్యాలు భోజన సదుపాయాలు కల్పిస్తున్నార అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది బాలికల హబ్ లో పనిచేస్తున్న విద్యార్థులకు సరిపడా వంట మనుషులు కార్మికులు లేరు అని కావున విద్యార్థులకు సరిపడా కార్మికులను వెంటనే కేటాయించాలని ప్రభుత్వం ని డిమాండ్ చేస్తున్నాం అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మన్నె శేఖర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్ మండల నాయకులు కర్నాల శ్రీనివాస్ కుమార్ గౌడ్ చంద్రం రాజు మహేందర్ పొట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# అవినీతి నేర ధన రాజకీయాలతో సంక్షోభంలో ప్రజలు

- రాజకీయ విలువలకు త్యాగాలకు నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ ఓంకార్
- వర్గ సామాజిక జమిలి పోరాటాలే ప్రజా సమస్యలకు పరిష్కారం
- సదస్సులో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్
- ఘనంగా అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 17వ వర్ధంతి








**వరంగల్ అక్టోబర్ 17. (సమయం న్యూస్):** అవి నీతి నేర ధన రాజకీయాలతో విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తూ ప్రజలపై భారాలు వేస్తూ మౌలిక సదుపాయాలు అందరికీ అందకుండా చేస్తున్నారని దాంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడే నాయకులు కార్యకర్తలు కామ్రేడ్ ఓంకార్ గారి రాజకీయ విలువలను పోరాటపటిమను ఆదర్శంగా పుణికిపుచ్చుకున్నప్పుడు మాత్రమే ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం దొరుకుతుందని అన్నారు.ఈరోజు అమరజీవి అసెంబ్లీ టైగర్ ఎం సి పి ఐ (యు) వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 17వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అంగడి సెంటర్లో గల ఓంకార్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అవినీతి నేర ధనమయ రాజకీయాలు- కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై స్థానిక ఓంకార్ భవన్ లో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు పూర్తిగా వ్యాపారమయంగా మారి భ్రష్టు పట్టాయని నీతి నిజాయితీ విలువలకు తిలోదకాలు ఇస్తున్నారని ఓట్లు సీట్లు అధికారమే పరమావధిగా ప్రజలను మభ్యపెడుతున్నారని తమ ఇష్టానుసారంగా ఎన్నికల హామీలను ఇచ్చి ఆశ చూపి అధికారం లోకి వచ్చాక విస్మరించడం సాధారణంగా మారు తున్నదని ప్రజలందరికీ చెందాల్సిన సహజ సంపద కొద్ది మందికి మాత్రమే కట్టబెడుతు న్నారని ఈ క్రమంలో కార్మికులు కర్షకులు కష్టజీవులు ఎంత శ్రమించినా కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితికి నెట్టివేయబడుతున్నారని అనేక పోరాటాలతో సాధించుకున్న చట్టాలను సైతం దోపిడి వర్గాలకు అనుకూలంగా మార్చుతూ తమ నైజాన్ని పాలకవర్గాలు ప్రదర్శిస్తున్నాయని నూటికి 80 శాతం మందికి మౌలిక సదుపాయాలు అందక ఉపాధి లేక ఆకలి దారిద్రంతో కొట్టుమిట్టాడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో కామ్రేడ్ ఓంకార్ గారి ఆలోచన విధానాలతో ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బూర్జువా భూస్వామ్య పాలక పార్టీలకు వ్యతిరేకంగా కార్పొరేట్ పెట్టుబడి దారి విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై నిక్కచ్చిగా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. నీతి నిజాయితీ రాజకీయ విలువలను పెంపొందించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన గురుతరమైన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు. భారత రాజ్యాంగానికి పెను సవాల్ గా మారిన మతోన్మాద మనువాద పాలకులకు వ్యతిరేకంగా నికరంగా భావవ్యాప్తి కార్యక్రమాలను పెంచాలని కోరారు. పార్టీ రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు నాగెల్లి కొమురయ్య డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డివిజన్ నాయకులు సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం దామ సాంబయ్య ఎల్లబోయిన రాజు అల్లి సాబ్ సీతారాములు ప్రజా సంఘాల నాయకులు మహమ్మద్ మాశూక్ మార్త నాగరాజు జన్ను రమేష్ బుడిమే సురేందర్ సిరి బొమ్మల భాస్కర్ ఐలోని కర్నే సాంబయ్య గీసపాక కొమురయ్య తడుక కౌసల్య మార్త సుధా మొర్రి శ్రీను రాకేష్ సాగర్ అజయ్ రాజు భాస్కర్ చేరాలు పకిడ చందర్రావు ఐలుకొమురు సుధాకర్ తదితరులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

18-10-25 Samayam_Layout 1 10/18/2025 4:23 AM Page 7



# రాజ్యాంగాన్ని పరిరక్షించాలి మతోన్మాద దాడులను అరికట్టాలి

- చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి.
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసానిపల్లి రాజు
- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 17:** భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారిపై బూటు విసిరి దాడికి పాల్పడ్డ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగదేవపూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జగదేవపూర్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు మాటాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ గారి స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈ దేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు . ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాది గారి పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఎమ్మార్పీఎస్ కుకునూపల్లి మండలం అధ్యక్షులు చిన్నరాజు గారి కిషన్ ఎమ్మార్పీఎస్ పీర్లపల్లి గ్రామ అధ్యక్షులు అభి నర్సింలు గ్రామ అధ్యక్షులు కడప కుమార్ ఎంఆర్పిఎస్ నాయకులు పోసానిపల్లి స్వామి బల్కి స్వామి మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఐక్యంగా మద్దతు తెలపాలని నాయిని రాజేందర్ రెడ్డి పిలుపు

**హనుమకొండ, అక్టోబర్ 17:** రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న బంద్‌కు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. శుక్రవారం రోజున బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ జేఏసి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారిని కలిసి కోరారు. ఈ మేరకు బంద్ ఫర్ జస్టిస్ పేరుతో రేపు తెలంగాణ బంద్ కి సంబదించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ బీసీ సమాజం హక్కుల కోసం, సామాజిక న్యాయం సాధన కోసం చేస్తున్న ఈ బంద్ చారిత్రాత్మక పోరాటం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకట్ట వేసింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రమే. బీజేపీ నైజం రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికీ బహిర్గతమైంది. ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటు. అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అఖిలపక్ష ప్రతినిధులు రాష్ట్రపతి, ప్రధానమంత్రిని కలవాలని పదేపదే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినా, కేంద్ర ప్రభుత్వం సమయం ఇవ్వడం లేదు. ఇది కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రజల హక్కుల కంటే రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు అని విమర్శించారు. హనుమకొండ జిల్లా ప్రజలందరూ, యువత, మహిళలు, సామాజిక సంస్థలు బీసీ బంద్ విజయవంతం చేయాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి చిత్తశుద్ధి ఉంది. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఈ నెల 23న జరిగే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై నిర్ణయం తీసుకోవ డానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీల హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమం న్యాయం కోసం చేసే యుద్ధం అందరూ ఐక్యంగా పాల్గొనాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉమ్మడి జిల్లా బీసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తడుక సుమన్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, వైస్ చైర్మన్ లు దాడి మల్లయ్య యాదవ్, వైద్యం రాజగోపాల్, శోభారాణి నాయకులు యుగేందర్ యాదవ్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు ఆపాలి

- చీఫ్ జస్టిస్ కు న్యాయం చేయాలి
- ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పట్లోళ్ల వెంకటేష్ మాదిగ




**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 17(సమయం న్యూస్):** దళితులపై దాడులు ఆపాలి చీఫ్ జస్టిస్ కు న్యాయం చేయాలి అంటూ ఎం ఎస్ పి పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ల వెంకటేష్ మాదిగ అన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి గారిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ జిన్నారం మండల కార్యాలయం ఎదుట శుక్రవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, జిన్నారం మండల తహసిల్దార్ దేవదాసు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్పి పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల వెంకటేష్ మాదిగ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ రాష్ట్రాధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టినట్లు ఆయన తెలిపారు. దళిత వర్గానికి చెందిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి జరగడం అత్యంత దారుణమని వారు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే ప్రయత్నమని, దీనికి వెనుక ఉన్న శక్తులను తక్షణమే గుర్తించి అరెస్టు చేసి చట్టపరమైన శిక్షలు విధించాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు దేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్నాయని పేర్కొంటూ, ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వారు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి గంధగల ప్రసాద్, ఎమ్మెస్ కి జిల్లా అధికార ప్రతినిధి క్యాసారం నటరాజ్, కొంగరి కృష్ణ, మొగులయ్య, సుదర్శన్, నవీన్, జానకంపేట రాజు, డప్పు చంద్రయ్య, కంది ప్రవీణ్, ఎంఆర్పిఎస్ మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ మహాదేవ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో

# 22. 23 డివిజన్ల పారిశుద్ధ్య కార్మికులకు చీరలు సాలువాలు పంపిణీ.





**వరంగల్ అక్టోబర్ 17. (సమయం న్యూస్):** శ్రీ మహాదేవ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 22 23 డివిజన్ల లోని వందమంది మునిసిపల్ పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తించి వారిని సొసైటీ అధ్యక్షులు శ్రీనన్నపు సంజీవరావు గారి అధ్యక్షతన శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించినైనది. శ్రీ సంజీవరావు గారు మాట్లాడుతూ దేశం యొక్క అభివృద్ధి పరిశుద్ధ కార్మికుల వల్లే ముందుకు సాగుతుందని వారి సేవలో ఆ నిర్వచనీయమైనవని మనమందరం కూడా వారందరిని ఎల్లప్పుడూ మన కుటుంబ సభ్యుల మాదిరిగానే గుర్తించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి స్వప్న యువ నాయకులు ఆడపు శ్రీనివాస్ 22వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ బసవరాజు కుమారస్వామి సొసైటీ ముఖ్య సలహాదారులు శ్రీ నందాల చందర్ బాబు, సలహాదారులు కంటెస్టెడ్ కంటెస్టెంట్ కార్పొరేటర్ శ్రీ చిప్ప వెంకటేశ్వర్లు గారు కార్యదర్శి శ్రీమతి ముద్దసాని మల్లిక కోశాధికారి శ్రీ వెంకట మల్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి దస్తగిరి ఉపాధ్యక్షులు జక్కుల సమ్మయ్య వలస వెంకటస్వామి కార్యవర్గ సభ్యులు బాలిన సుభద్ర తోటా బాబురావు బొల్లు సరోజన పాల్గొన్నారు

# వరంగల్ పశ్చిమం డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసిన బీసీ సంఘాల నేతలు..




**వరంగల్ అక్టోబర్ 17. (సమయం న్యూస్) :** రేపటి బంద్ కి మద్దతు ఇవ్వాలని కోరుతూ గోడ పత్రిక విడుదల చేసిన ఎమ్మెల్యే,బీసీ నేతలు.. బీసీ జేఏసీ బంద్‌కు హనుమకొండ డీసీసీ పూర్తి మద్దతు..

# సిఎంఆర్ డెలివరీలను వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.







**వికారాబాద్, అక్టోబర్,17(సమయం న్యూస్) :** శుక్రవారం ధన్నారంలోని శ్రీ వెంకటరమణ రైస్ మిల్లును సందర్శించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రబీ 2024-25 కి సంబంధించిన సిఎంఆర్ డెలివరీల విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా డెలివరీల ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లు యజమానికి సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ తో పాటు పౌరసరఫరాల జిల్లా అధికారి మోహన్ కృష్ణ ఉన్నారు.

# పట్టాలు కరెంట్ మీటర్లు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం భట్టికి గురుసేవాసుల వినతి



**ఖమ్మం అక్టోబర్ 17 :( సమయం న్యూస్ ) :** స్థానిక 20 డివిజన్ లో గల రామచంద్రయ్య నగర్ ( హనుమాన్ నగర్ ) లో 25 ఏళ్ళు గా నివాసముంటున్న గుడిసె వాసులకు పట్టాలు కరెంట్ మీటర్లు చేయాలని కోరుతూ శుక్రవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు గుడిసేవాసులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బాధితుడు పగిడిమళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ 20 డివిజన్ లోని రామ చంద్రయ్య నగర్ ప్రాంతంలో గత 25 ఏళ్ల క్రితం సుమారు 400 మంది గుడిసెలు వేసుకుని నివాసముటుండగా 60 మందికి పట్టాలు మంజూరు చేశారని తెలిపారు. మిగిలిన వారికి కూడా పట్టాలు మంజూరు చేసి , కరెంట్ మీటర్లు ఇవ్వాలని కోరారు. పట్టాలు మంజూరైన 60 మంది కరెంట్ మీటర్లకు గాను 5 ,500 రూపాయలను చెల్లించి , దరఖాస్తులు చేసుకొని రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ కరెంట్ మీటర్లు ఇవ్వలేదన్నారు. రేపు మాపూ అని తిప్పిన విద్యుత్ శాఖ అధికారులు 20,000 ఇవ్వాలని , కోరుతున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టికి ఫిర్యాదు చేశారు. జీవో నెంబర్ 6 ప్రకారం రజక వృత్తిదారులకు ఇచ్చిన ఉచిత కరెంటు మీటర్ను కూడా విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా తొలగించాలని ఆరోపించారు. ఈ మీటర్ను కూడా మంజూరు చేయాలని కోరారు .ఈ మేరకు పగిడిపల్లి నాగేశ్వరరావు తో పాటు బాధితులు నాగమణి ,ఎల్లయ్య ,నాగేశ్వరరావు ,రవి ,వెంకటేశ్వర్లు నాగరాజు ,నరసింహారావు స్వరూప ఉన్నారు.

# ఆశ కార్యకర్తలకు యూనిఫాం పంపిణీ చేసిన వైద్యాధికారి

-డాక్టర్ అమూల్య ప్రియ దర్శిని, సూపర్ వైజర్ రఫీ.





**దౌల్తాబాద్ మండలం, అక్టోబర్,17(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ PHC లో ఆశ కార్యకర్తలకు యూనిఫాంలు పంపిణీ చేసిన డాక్టర్ అమూల్య ప్రియ దర్శిని,సూపర్ వేజర్ రఫీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆశ కార్యకర్తలకు రెండు చీరలు (యూనిఫాం) ఇవ్వడం జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు అందులో భాగంగానే ఈ రోజు ఆశ కార్యకర్తలకు యూనిఫాం పంపిణీ చేస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు.

18-10-25 Samayam_Layout 1 10/18/2025 4:23 AM Page 8



# జిజ్ఞాస హైస్కూల్లో ముందస్తు దీపావళి సంబరాలు.



**రాయపోల్,అక్టోబర్17,** గజ్వేల్ జిజ్ఞాస హై స్కూల్ లో ముందస్తు దీపావళి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీపాలతో పాఠశాల ఆవరణంలో వెలుగుల హరివిల్లులాగా మెరిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ దీపాలు వెలిగించి సంబరాల్లో పాలుపంచుకున్నారు. విద్యార్థులు కాకర్స్ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రముఖులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక





**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ అక్టోబర్ 17 :** జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో కాలనీ లో విస్తృతంగా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ డీలక్స్ అపార్ట్మెంట్స్ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వీ. లక్ష్మి వి. ఆర్. చౌదరి శివ అర్చన ప్రకాష్ సమీర్ హుస్సేన్ హెూమియోపతి డాక్టర్ శ్రీమతి మమత సుధీర్ కుమార్ గారు మరియు ఎన్విరాన్ హౌస్ అపార్ట్మెంట్స్ సమీపంలోని నారాయణ, ప్రకాష్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారికి పార్టీలోకి ఆహ్వానించారుప్రచారంలో పాల్గొన్న నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రజలను కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్ బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, సంపత్ యాదవ్ వెంకటేష్ ఉమాపతి లక్ష్మి ఆనంద్ అనిత అరుణ్ కుమార్ తిరుపతి సంజు అంజి పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ కు మండల బిఆర్ఎస్ నేతల సంపూర్ణ మద్దతు



**వెల్దుర్తి అక్టోబర్ 17, (సమయం న్యూస్) :** బీసీ రిజర్వేషన్ లు 42% అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసి సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపుకు వెల్దుర్తి మండల బిఆర్ఎస్ నేతల సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జెడ్పిటిసి సభ్యుడు, రమేష్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కోదండ కృష్ణ గౌడ్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం, ఇంటింటి సర్వే ద్వారా కులగణన చేపట్టి సర్వే ఆధారంగా బీసీలకు రావలసిన రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, వారి ఉనికిని చాటుకోవడానికి బీసీలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త బంద్ లో పట్టణ మండల ప్రజలు, అలాగే వ్యాపార సంస్థల యజమానులు కూడా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఏఐసీసీ జ్యోతి రౌతులే ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూమిరెడ్డి హనుమంత రెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 17 :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా, గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భూమి రెడ్డి హనుమంత రెడ్డి పీసీసీ డెలికేట్ సభ్యుడు బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో ఏఐసీసీ జ్యోతి రౌతులే ని మర్యాదపూర్వకంగా కలిసి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి వచ్చే దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ కుచారం సంతోష్ రావు, తీగుల్ తాజా మాజీ సర్పంచ్ భాను పాల్గొన్నారు.

# పరిగి బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో.. పరిగి నియోజకవర్గ "సంపూర్ణ బంద్ " ను పాటిద్దాం

- జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు సాధిద్దాం
- బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ముకుంద నాగేశ్వర్





**పరిగి మున్సిపాలిటీ (మం) అక్టోబర్ 17(సమయం న్యూస్)** తెలంగాణలో జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు హక్కుల సాధన కొరకు రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 18 శనివారం తెలంగాణ బంద్ కి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాలశిత లీకరణ కేంద్రం పరిగి లో వివిధ బీసీ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని తమ సలహాలు సూచనలు చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని వ్యాపార సముదాయాలు,వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా బందును పాటించి మద్దతు తెలుపాలని వివిధ వర్తక, వాణిజ్య సంఘాలను కలిసి సమాచారం ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. శనివారం ఉదయం 9 గంటలకు పరిగి అమరవీరుల చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించాలని ర్యాలీలో పార్టీలకతీతంగా బీసీ సంఘాల నాయకులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గంలోని అన్ని వ్యాపార వాణిజ్య సముదాయాలు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా సంపూర్ణ బందును పాటించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ముకుంద నాగేశ్వర్, పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు చాకలి రాములు, చాకలి ఆంజనేయులు, ఆంజనేయులు, ఎస్.పి. శ్రీనివాస్, నర్సింలు, దోమ శ్రీశైలం ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ మీర్ తాహిర్ అలీ, అబ్దుల్ బషీర్, గౌస్, సింగం, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 42% రిజర్వేషన్ అమలు చేస్తూ పార్లమెంట్లో చట్టం చేయాలి

- బీసీ ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశంలో వక్తలు
- నేటి బందును జయప్రదం చేయండి



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 17 :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ పార్లమెంటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రెస్క్లబ్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది సందర్భంగా మాట్లాడుతూ జనాభాలో 60% గా ఉన్న బీసీలకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయని దీంతో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలహీన వర్గాల వెనుకబడ్డాయని అన్నారు తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి 42 చాటను9వ షెడ్యూల్లో చేర్చి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు అసెంబ్లీలో మద్దతు ఇచ్చాయని, బందులో పాల్గొంటూ తెలియజేయడం జరిగిందని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం గా జరిగే బందులో ప్రజలు వ్యాపారవేత్తలు విద్యాసంస్థలు సహకరించాలని స్వచ్ఛందంగా బందు పాటించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. బీసీల ఉద్యమానికి దళిత బహుజన సంఘాలు మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు నరసింగరావు శ్రీను రామచంద్రం రాజేశం ఎల్లయ్య, సందబోయిన ఎల్లయ్య కన్నయ్య మోహన్ బాబు ప్రవీణ్ రమణకర్ వినోద్ చిప్పల యాదగిరి మైసరాములు పొన్నాల కుమారు బింగి స్వామి మరాటి కృష్ణమూర్తి గంగిశెట్టి రాజు బాకీ స్వామి బొంది స్వామి తుమ్మ శ్రీనివాస్ పొన్నాల కుమార్ మైసరాములు కృష్ణ ఎంఆర్పిఎస్ ఆంజనేయులు ఐలయ్య సురేష్ శ్రీనివాస్ శ్రీధర్ కృష్ణ కన్నయ్య కుమార్ స్వామి వేణు తదితరులు పాల్గొన్నారు

# నేటి బంద్ ను జయప్రదం చేయండి

- కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయండి
- బిజెపి ఖమ్మంటూ టౌన్ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవ్



**ఖమ్మం అక్టోబర్ 17 : ( సమయం న్యూస్ )** బీసీల హక్కుల సాధనకు శనివారం తలపెట్టిన బంద్ ను జయప్రదం చేయాలని శనివారం ఒక ప్రకటనలో బీజేపీ ఖమ్మం టూ టౌన్ ప్రధాన కార్యదర్శిరుద్రగాని మాధవ్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రతి ఎన్నికల ముంగిటా కాంగ్రెస్ పార్టీకి బిజెపి పార్టీమీదఏదో ఒక ఆరోపణ చేయటం ఆనవాయితీగా మారిందని విమర్శించారు . బీసీల పై ప్రేమ , బీసీల రిజర్వేషన్లపైచిత్తశుద్ధి ఉంటే బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలనీ , 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అంటూ చేసిన ప్రకటన పట్ల కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సజావుగా జరపాలనిడిమాండ్ చేశారు . బీసీల హక్కుల సాధనకు 18 వ తేదీన తలపెట్టిన తెలంగాణ బందును విజయవంతం చేయాలని తన ప్రకటనలో పిలుపుని చ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను వెంటనే చెయ్యాలని కోరారు.

## వరంగల్ తూర్పు లోని పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నన్నపునేని నరేందర్ వరంగల్





**అక్టోబర్ 17. (సమయం న్యూస్) :** ఈరోజు వరంగల్ తూర్పునియోజకవర్గలో ములుగు రోడ్డు లోని ANR గార్డెన్స్ లో 12 డివిజన్ కు చెందిన ఇట్యాల కుమారస్వామి గారి కుమారుని వివాహానికి మరియు మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో రిటైర్డ్ EE కంకణాల వెంకటరమణారెడ్డి గారి కుమార్తె వివాహానికి మరియు వివాహాలకు హాజరై నూతన వధూవరులను"మీ వివాహ జీవితం సంతోషకరంగా, శాంతిమయంగా, ప్రేమతో నిండిపోవాలని మనసారా కోరుకుంటున్నాను ." ఆశీర్వదించిన గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ %వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపునేని నరేందర్ గారు మరియు ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జిలు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు మరియు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మనసున్న మారాజుకు చిరు సన్మానం

- మంబాపూర్ గ్రామస్తులు సిజేఆర్ ట్రస్ట్ చైర్మన్ కు ఘన సన్మానం



**పటాన్ చెరు, గుమ్మడిదల, అక్టోబర్ 17(సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామస్తులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని శుక్రవారం ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, గ్రామ విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం, గ్రామంలో నూతన దేవాలయాల నిర్మాణం మరియు మరమ్మతులకు ఆర్థిక సహాయం అందించడం, గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో అంత్యక్రియల సహాయం, బీదవారి వివాహాలకు ఆర్థిక, పుస్తే మెట్టల సహాయం, అలాగే పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు అండగా ఉన్నందుకు గ్రామ పెద్దలు ఈ సన్మానం చేపట్టారు. గోవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు సేవ చేయాలి. ప్రజల నమ్మకం, ప్రేమే నాకు ప్రేరణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు చాకలి ప్రకాష్, గ్రామ పెద్దలు భాస్కర్ గౌడ్, సత్యనారాయణ, కే రవి, వీరయ్య, రాజు, నీరుడి శ్రీనివాస్, యాటపెద్ద భాస్కర్, ఎం శ్రీనివాస్, టి.ప్రవీణ్ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గవాయి పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి.



**రాయంపోల్, అక్టోబర్17.** సుప్రీంకోర్టు జస్టిస్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో రాయపోల్ తాసిల్దార్ కృష్ణమోహన్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తిపై అతడి వెనుక ఉన్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి వెంటనే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పు ర్ర నర్సింలు,వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు సతయ్య,మండల అధ్యక్షులు ప్రభాకర్,అధికార ప్రతినిధి తుడుమ్ ప్రశాంత్,రాములు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరిలో కవేటి ఇంటర్నేషనల్ లా ఫర్మ్ కార్యాలయం ప్రారంభం



**నేరెడ్మేట్, అక్టోబర్ 17:** కవేటి ఇంటర్నేషనల్ లా ఫర్మ్ మల్కాజగిరి కార్యాలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. న్యాయవాదులు, పరిశ్రమ ప్రముఖులు, స్థానిక సమాజ ప్రతినిధులు, మరియు మీడియా సభ్యులు హాజరై ఈ వేడుకను విశేషంగా గౌరవించారు. ఈ ప్రారంభోత్సవం హైదరాబాద్‌లోనిసాయిబాబా ఆలయ ప్రాంగణం, ప్రేమ విజయనగర్ కాలనీ, న్యూ మీర్జాల్గూడ, మల్కాజగిరి, మెద్చల్‌వద్ద జరిగింది.వేడుకఉదయం 11:30 గంటలకుప్రారంభమై, సంస్థ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ పార్టనండా. కవేటి శ్రీనివాస్ రావు, శ్రీ పిట్టాల సునీల్ కుమార్ వ్యవస్థాపక భాగస్వామి) రిబ్బన్ కటింగ్ చేశారు. అనంతరం, అతిథులు ప్రాంతీయ న్యాయ అవసరాలపై కేంద్రీకరించిన సమావేశంలో పాల్గొన్నారు.డా. కవేటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ,"ఈరోజు జరిగిన విస్తృత హాజరు స్థానికంగా అందించబడే అంతర్జాతీయ ప్రమాణాల న్యాయసేవలకు ఉన్న పెరుగుతున్న అవసరాన్ని సూచిస్తుంది. మల్కాజగిరి ఒక వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం, మరియు మా కార్యాలయం కస్టమర్లకు సమీపంలో వేగంగా, లోతుగా, మరియు నిష్ఠతో సేవలు అందించడానికే రూపుదిద్దుకుంది."శ్రీ పిట్టాల సునీల్ కుమార్ అన్నారు,"ఈ భాగస్వామ్యం పాద్మారావునగర్, మల్కాజగిరి మరియు పరిసర ప్రాంతాల క్లయింట్లకు మరింత సమర్థవంతమైన న్యాయసేవలను అందిస్తుంది. లావాదేవీల నుండి వివాద పరిష్కారం వరకు అన్ని రంగాల్లో వేగవంతమైన మరియు సమన్వయ న్యాయ సహాయం అందించడం ఇప్పుడు మరింత సులభం కానుంది."వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలకై కేంద్రం

మల్కాజగిరి కార్యాలయం చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలుస్టార్టప్‌లు, మరియు స్థిర సంస్థలకుకార్పొరేట్, కమర్షియల్, మరియు నియంత్రిత పరిశ్రమల న్యాయ సేవలుఅందిస్తుంది. ఈ సేవలు సంస్థ యొక్క ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్ ద్వారా బలపరచబడతాయి.ప్రధాన న్యాయ రంగాలుకార్పొరేట్ లిటిగేషన్ % కమర్షియల్ వివాదాలు

అంతర్జాతీయ మధ్యవర్తిత్వం మౌలిక సదుపాయాలు % నిర్మాణ చట్టంవలస (ఇమ్మిగ్రేషన్) చట్టంటెక్నాలజీ, డేటా % కాంప్లయెన్స్ట్రేడ్‌మార్క్ % పేటెంట్ %ఫ్యామిలీ లా

ప్రపంచ వ్యాప్తి - స్థానిక నిబద్ధతకవేటి ఇంటర్నేషనల్ లా ఫర్మ్ ఒకఫుల్-సర్వీస్ గ్లోబల్ ప్రాక్టీస్, దీని ప్రధాన కార్యాలయంఅమెరికా సంయుక్త రాష్ట్రాల్లోఉండగా,యు-ఎనైటెడ్ కింగ్డమ్, దుబాయ్, కెనడా, హైదరాబాద్, తిరుపతి, మరియు విజయవాడలో శాఖలు ఉన్నాయి. అదనంగాఅహ్మదాబాద్, చెన్నై, మరియు వరంగల్లో సహకార కార్యాలయాలు ఉన్నాయి. మల్కాజగిరి శాఖ,భాగస్వామ్యంతో, ఉత్తర-తూర్పు హైదరాబాద్ ప్రాంతంలో సంస్థ యొక్క ప్రాప్యతను మరియు స్పందన వేగాన్ని మరింతగా విస్తరించింది.

## బీసీ ల రిజర్వేషన్ను అడ్డుకున్నది బిజెపి ప్రభుత్వమే

# బీసీ బందులో పాల్గొందాం

- బిజెపి వైఖరిని ఎండ కడదాం
- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి



**వనపర్తి జిల్లా అక్టోబర్ 17(సమయం):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని, రెండు నాలుకల వైఖరి వహించే బీజేపీ నేతల దురుద్దేశం రాష్ట్ర ప్రజలందరికీ దేశ ప్రజలందరికీ తెలిసిపోయిందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై చర్చించేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిల పక్షంగా వచ్చి ప్రధానమంత్రిని కలిసి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే కోరిన ఎటువంటి స్పందన లేదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పై మంకుపట్టు వీడని కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 18న రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా జరుగుతున్న బిసి బంధు నిరసన కార్యక్రమంలో మరియు వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాలలో చేపట్టే బంధు కార్యక్రమంలో ఆయా మండలాల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన సూచించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని సుప్రీంకోర్టు తీర్పు రాగానే బీసీల రిజర్వేషన్ అంశంపై చర్చించి ఈ నెల 23న జరగనున్న క్యాబినెట్ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే మెఘా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.


## హాస్టల్ పైనుండి కింద పడ్డ బాలిక

- ఘటనపై తల్లితండ్రుల అనుమానం
- అధికారుల పాత్ర పై విచారణ చేయాలని ఫిర్యాదు
- నాలుగు రోజుల నుండి బాలిక ప్రవర్తనలో మార్పు
- బాలిక దూకి ఉంటుందన్న అధికారులు



**ఖమ్మం అక్టోబర్ 17 బీ( సమయం న్యూస్ )**

జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంకు కూత వేటు దూరంలో గల రఘునాధపాలెం మండల కేంద్రం లోని శివాజీ గూడెం గ్రామంలో గల కస్తూరి బా గాంధీ హాస్టల్లో 3 వ అంతస్తు నుండి ఇంటర్ మొదటి సంవత్సరం చదువు తున్న బాలిక జర్పుల శ్రీవల్లి కింద పడి, గాయాల పాలు కావడం జరిగింది. గురు వారం ఈ సంఘటన జరిగితే శుక్రవారం వెలుగులో వచ్చింది. బాలిక తండ్రి జర్పుల సుమన్ కథను మేరకు ఇటీవల సదరు బాలిక ఇంటికి వచ్చి వెళ్ళిందని , ఈ సంఘటన కన్నా రెండు రోజుల ముందు ఇంటికి వస్తానని చెప్పడం జరిగిందని తెలిపారు. ఘటనపై తమకు అనుమానాలు ఉన్నాయని , తాము నిరుపేదలమని దీనిపై విచారణ చేయాలని , తమకు న్యాయం చేయాలని కోరారు. తొలుత ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన బాలికను మెరుగైన వైద్య చికిత్స కోసం సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా దీనిపై రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ ను సంప్రదించగా గత రెండు మూడు రోజుల నుండి అమ్మాయి మానసిక స్థితి సరిగ్గా ఉండటం లేదని, రాత్రిపూట పీడ కలలు వస్తున్నాయని , ఈ నేపథ్యంలో ఘటన జరిగిందని చెప్పారు. దీనికి సంబంధించి బాలిక ఒక ఉత్తరం కూడా రాసిందని పేర్కొన్నారు. జె సి డి ఓ ఎం. తులసి ఈ ఘటన క్రమాన్ని వివరిస్తూ గతంలో బాలిక ప్రవర్తన నార్మల్ ఉండేదని , నాలుగు రోజుల నుండి అబ్ నార్మల్ గా ప్రవర్తించడం తో పాటు తనకు రెండు మూడు రోజుల నుండి పీడకలలున వస్తున్నాయని , ఆ కలలో రాక్షసులు కనబడి తనను చంపుతామని లేదా నువ్వే చచ్చిపో అంటున్నారని , ఇదే విషయాన్ని తన తల్లి పెరిటా ఒక ఉత్తరం కూడా రాసిందని తెలిపారు. బాలిక తల్లిదండ్రులు దీపావళి అనంతరం ఇంటికి తీసుకు పోతామని చెప్పిన సందర్భంగా ఈ సంఘటన చోటు చేసుకోవటం జరిగిందన్నారు. సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ప్రభుత్వ , ఆసుపత్రి ను సందర్శించి , బాలిక పరిస్థితిని గమనించామని వివరించారు. ఇదిలా ఉండగా స్వయంగా మేజిస్ట్రేట్ జరిగిన ఉదంతంపై బాలిక నుండి వాంగ్మూలనాన్ని తీసుకున్నార





## తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ ను ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త బందులో పాల్గొని విజయవంతం చేయాలి

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు**



**వనపర్తి జిల్లా అక్టోబర్ 17 (సమయం):** ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కొరకు జన గణన నిర్వహించి బీసీల అభ్యున్నతికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయం.బీసీలు చైతన్యవంతం కావాలని అన్ని రంగాల్లో రాణించాలని రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదం పొందింది. కానీ కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధి లేక వారి అభ్యున్నతికి అడ్డుపడుతుంది కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బిల్లు 42% రిజర్వేషన్ కేంద్రంలో ఆమోదం పొందాలని బంద్ కు పిలుపునివ్వడం జరిగింది కావున నా ప్రాణ సమానులైన తెలంగాణలోని కార్మిక సోదర సోదరీమణులు,ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బంద్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జర్నలిస్టులకు ప్లాట్లు ఇంకా పక్క వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా అక్టోబర్ 17 (సమ యం):** ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చిన వెంటనే సబ్ కమిటీ లో చర్చించేందుకు కసరత్తు చేస్తున్నది జిల్లా కలెక్టర్ అన్నారు జర్నలిస్టులకు కేటాయించిన పాత స్థలంలోనే పాట్లు. మరెవ్వరికీ ఆ స్థలం కేటాయించం లేదు అన్ని జిల్లా కలెక్టర్ అన్నారు.నిరాశ చెందిన వారందరికీ కొద్ది రోజుల్లోనే ఊరట కలగనుంది.అని జర్నలిస్టుల ప్రతినిధులు ప్రస్తావించిన వెంటనే సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రెండేళ్లుగా నిరాశగా ఉన్న జర్నలిస్టులకు కొద్దిరోజుల్లో సుఖమయం కానుంది. అన్ని అన్నారు.సబ్ కమిటీలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిపాదనలుజిల్లా కలెక్టర్ కు జర్నలిస్టుల కొరారు.జర్నలిస్టులో ఓపికతో ఉండాలని సూచించిన సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు బొల్లమోని రమేష్. ఈకార్యక్రమంలో జిల్లా జర్నలిస్టుల పాల్గొన్నారు

## రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

**- బీసీ సేన వికారాబాద్ జిల్లా- అధ్యక్షుడు డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు**



**కొడంగల్,మున్సిపాలిటీఅక్టోబర్,17(సమయం న్యూస్)** : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంఘాల ఐక్య కార్యచరణ సమితి( జేఏసీ ) ఇచ్చిన శనివారం జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని బీసీ సేన వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసిందని, రాష్ట్రంలోని బీసీ జేఏసీ రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్లో చేర్చడం ద్వారా దాన్ని సాకారం చేయాలని వికారాబాద్ జిల్లా కొడంగల్ లో జరిగే బంద్ లో బీసీ బంధువులు, బీసీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్ చందర్ గుప్తాను పరామర్శించిన నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి



**వెల్దుర్తి అక్టోబర్ 17, ( సమయం న్యూస్ ):** వెల్దుర్తి మండల కేంద్రం నికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకుడు అలాగే పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్ చందర్ గుప్తాను శుక్రవారం నాడు తన స్వగృహంలో కలిసి ఈమధ్య నె రమేష్ చందర్ గుప్తా తల్లి చనిపోగా ఈరోజు నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. అలాగే ధైర్యంగా ఉండాలని కూడా చెప్పి వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు రమేష్ గౌడ్, మాజీ ఎంపిటీసీ అశోక్ గౌడ్, రమేష్ గుప్తా, వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి, శాకారం శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్,వెటర్నరీ కళాశాలలు,సమీకృత గురుకులలాను తరలించొద్దు



**కొడంగల్ మండలం, అక్టోబర్,17(సమయం న్యూస్)** మెడికల్, వెటర్నరీ కళాశాలలు, సమీకృత గురుకులలాను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మహేష్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని కొడంగల్ ప్రాంతం సీఎం రేవంత్ రెడ్డి చొరవతో అభివృద్ధి జరుగుతుందని భావించిన ప్రజలు విద్య సంస్థల తరలింపుతో నిరాశకు గురవుతున్నరన్నారు.విద్యాసంస్థల తరలింపు నిర్ణయన్ని వెనక్కి తీసుకొని వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోనే ఉండేటట్లు చూడాలన్నారు.

## బీసీ లు 42% రిజర్వేషన్ కచ్చితంగా సాధించుకోవాలి. ఆ దిశగానే మా పోరాటం.

- అఖిలపక్ష ఐక్యవేదిక, బీసీ ఐక్యవేదికల జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్





**వనపర్తి జిల్లా అక్టోబర్ 17 (సమయం) :** అన్ని రేపు జరిగే బీసీ బంద్ లో సంపూర్ణంగా పాల్గొనాలని పలు సంఘాలకు, సంస్థలకు అఖిలపక్ష ఐక్యవేదిక, బీ సీ ఐక్యవేదిక ల ప్రత్యక్ష, పరోక్ష విజ్ఞప్తి చెసారు. ఆగ్రవర్ణ నాయకుల రాజకీయ క్రీడతో ఆగిపోయిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను సాధించే దిశగా రేపు జరిగే బీసీ జేఏసీ తలపెట్టిన బందు ను విజయవంతం చేయాలని ఈరోజు టి జి ఆర్ టి సి డిపో మేనేజర్, కార్మికులను, మరియు అందుబాటులో ఉన్న సంఘాలు ప్రైవేట్ కాలేజీలు, స్కూలు, వర్తక సంఘ, క్లాత్ షోరూం, బులియన్ మార్కెట్, స్వర్ణకారుల సంఘం, చికెన్ , టెంట్ హౌస్, సంఘాలకు ప్రత్యక్షంగా కలిసి బంద్కు సహకరించాలని కోరడం జరిగింది. మిగతా సంఘాలను సంస్థలను రేపటిలోగా ఫోన్లో గాని ప్రత్యక్షంగా కలిసి సహకరించవలసిందిగా అఖిలపక్ష ఐక్యవేదిక, బీసీ ఐక్యవేదికల జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక, బీసీ ఐక్యవేదికల జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ మేము ఎంత మాకు అంత అనే నిదానంతో ఎవరికీ నష్టం కాకుండా మా హక్కులను సాధించుకుంటామని కనుక మాకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు, బీ.సీ ఐక్యవేదిక నాయకులు, క్రైస్తవ సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

18-10-25 Samayam_Layout 1 10/18/2025 4:23 AM Page 10



## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాల పల్లి అక్టోబర్17( సమయం న్యూస్). :** శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ, మ్యుటేషన్, పరిహార చెల్లింపులు, ప్రాజెక్టు పనుల పురోగతిపై శాఖల వారీగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, న్యాయంగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు.సమావేశంలో ప్రాజెక్టు సంబంధిత ఫీల్డ్ స్థాయి సమస్యలను అధికారుల ద్వారా సమీక్షించి, తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సమీక్షా సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కుసుమ కుమారి, ఇరిగేషన్, కాటారం, మహాదేవ పూర్ తహసీల్దార్లు నాగరాజు, రామారావు, కాటారం డిటి రామ్మోహన్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరగాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా పాలనాధికారి



**నిజామాబాద్, అక్టోబర్ 17 ( సమయం న్యూస్).** కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను రిజిష్టర్ లలో నమోదు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన మీదట వారికి రసీదులు అందించాలని, సదరు రైతు వివరాలు క్రాప్ బుకింగ్ డేటాలో నమోదై ఉన్నాయా అని పరిశీలించుకోవాలని సూచించారు. మోస్రా, చందూర్, వర్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఆయా కేంద్రాలలో ఇప్పటివరకు ఎంత పరిమాణంలో వరి ధాన్యం సేకరించారు, ఎన్ని లారీల లోడ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లలో అన్ని వివరాలు సక్రమంగా రాయాలని, ట్రక్ షీట్లు వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. ప్రతి కేంద్రంలో సరిపడా గన్ని బ్యాగులు, గ్రెయిన్ క్యాలీపర్లు, మాయిశ్చర్ మీటర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోడింగ్, అన్ లోడింగ్ లో జాప్యం జరగకుండా సరిపడా హమాలీలను నియమించుకోవాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అన్ని కేంద్రాలకు అవసరమైన మేర టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పంపాలన్నారు. లారీల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. కొనుగోలు కేంద్రాల ఆవరణలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపరిచిన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చి పూర్తిస్థాయి మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ కోసం ఈసారి జిల్లాలో 670 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 300 వరకు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. వరి కోతలు పూర్తయ్యి, ధాన్యం దిగుబడులు రావడం ప్రారంభం అవుతున్న విధంగా ఆయా ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తెచ్చిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే, వెంటనే తూకం జరిపి, నిర్దేశిత రైస్ మిల్లులకు పంపడం జరుగుతుందని అన్నారు. మొక్కజొన్న పంట సాగు చేసిన ప్రాంతాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, సహకార శాఖ అధికారి అంబర్ సింగ్, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కులకర్ణి సురేష్, స్థానిక అధికారులు ఉన్నారు.

## భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ అక్టోబర్17( సమయం న్యూస్).:** భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కోల్చారం మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు.

భూ భారతి పెండింగ్ దరఖాస్తులను, భూ రికార్డులను, హాజరు పుస్తకాల్ని పరిశీలించారు. వివిధ భూ సమస్యలతో తహసీల్దార్ కార్యాలానికి వచ్చిన భూ బాధితులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.భూ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారాన్ని సూచించాలన్నారు. భూ సమస్యల వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆగ్రహం

- వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు బండ్ పై
- సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన
- సామాగ్రిని, మొక్కలను సంరక్షించడంలో
- విఫలమయ్యారని మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్
- ఆదర్శ్ సురభి ఆగ్రహం వ్యక్తం చేశారు



**వనపర్తి జిల్లా అక్టోబర్ 17 (సమయం) :** శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాంకుబండు తో పాటుగా, ఇండోర్ స్టేడియంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నల్లచెరువు ట్యాంక్ బండ్ పై సుందరీకరణ పనుల్లో భాగంగా చేయించిన ఏర్పాట్లను వస్తు సామాగ్రిని స్వయంగా పరిశీలించారు. ట్యాంక్ బండ్ పై సరైన నిర్వహణ లేక కొద్ది కాలం క్రితం నాటిన మొక్కలు కూడా ఎండిపోయి కనిపించడంతో మున్సిపల్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన వనపర్తి లైటింగ్ బోర్డు, ఇతర వస్తువులు సైతం పగిలిపోయి కనిపించడంతో వస్తువులను ఏర్పాటు చేయడమే కాదు వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యత అంటూ అసహనం వ్యక్తం చేశారు. వెంటనే వాటన్నింటినీ మళ్ళీ పునరుద్ధరించాలని, మొక్కలను సైతం తిరిగి నాటించేలా కాంట్రాక్టర్ కు సూచించాలని కలెక్టర్ ఆదేశించారు.దాంతోపాటుగా ట్యాంక్బండ్ కి ఇరువైపులా ఆర్చితోపాటు గేటు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలస్యం చేయకుండా ఈ పనులన్నీ సరితగా తిన పూర్తి



చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. తిరిగి మొక్కలు నాటిన అనంతరం మొక్కలు పాడవకుండా ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండోర్ స్టేడియం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో కలెక్టర్ తన సొంత నిధులతో పునరుద్ధరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేయించిన వుడెన్ షటిల్ కోర్ట్, జిమ్ సెంటర్ ప్రారంభానికి సిద్ధం అయిన నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిమ్ సెంటర్, వుడెన్ షటిల్ కోర్టును కలెక్టర్ పరిశీలించారు. ఆడుకోవడానికి వచ్చే వారికి అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అకాడమీ విద్యార్థులకు డైలీ ఒక గంట సమయం ఆడుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## పూర్తయిన గృహాలను గృహ ప్రవేశం చేసుకోండి

- **జిల్లా కలెక్టర్ విజయేంది ర బోయి.**

**మహబూబ్ నగర్ అక్టోబర్17( సమయం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొని గృహ ప్రవేశం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు

శుక్రవారం కోయిలకొండ మండలం అనంతపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కలెక్టర్ పరిశీలించారు .గ్రామంలో 10 ఇండ్లు మంజూరు అయినట్లు, వాటి నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు భీమమ్మతో మాట్లాడారు .ఎన్ని చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు.ఎంత ఖర్చు అవుతుంది తదితర వివరాలు తెలుసుకున్నారు.ఇల్లు కంప్లీట్ అయిన శివరంజని లబ్ధిదారు ఇంటిని పరిశీలించారు ఎక్కువ ఖర్చు చేయకుండా ప్రభుత్వ డిజైన్ ప్రకారం మంచి గాఇల్లు నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను అందజేసి ఇండ్ల నిర్మాణానికి సహకారాన్ని అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా బిల్లులను లబ్ధిదారులకు అందిస్తామని ఆమె



తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు . ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను అవగాహన కల్పించాలని అన్నారు, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం కోయిలకొండ కోటను జిల్లా కలెక్టర్ సందర్శించారు. కోట ను పరిశీలించి నిర్మాణం గురించితెలుసుకున్నారు.కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఎం.పి.డి. ఓ ధనుంజయ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహార సమస్యల పరిష్కారానికి 'పోషణ అభియాన్

- **- కలెక్టర్ పి. ప్రావీణ్య.**
- **- పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది**
- **- ఎంపీ రఘునందన్ రావు.**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర కీలకం – ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ కార్యక్రమం గురువారం పటాన్చెరువులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోషణ మాసం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సీడీపీఓ జయరాం నాయక్, స్థానిక కార్పొరేటర్లు కుమార్ యాదవ్, పుష్ప నాగేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలను పోషణ మాసంగా జరుపుకుంటూ, నెల రోజుల పాటు జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పోషకాహార లోపాలను తగ్గించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. గత నెలలో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం అని తెలిపారు. ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు కొలతలు ఖచ్చితంగా నమోదు చేసి రిపోర్టులు సమర్పించాలని ఆదేశించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసిన పిల్లలను దగ్గరలోని పిహెచ్సీ కేంద్రాల్లో వైద్య పరీక్షలు చేయించాలి. అంగన్వాడీ సిబ్బంది, వైద్యుల సమన్వయంతో శ్యామ్ పిల్లల



(పోషకాహార లోపం ఉన్న పిల్లల) సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలి. మంచి పోషకాహారం అందించడం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల బాధ్యత అని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ...పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది. భారతదేశం యువశక్తి తో నిండిన దేశం. భావి భారత పౌరులు ఆరోగ్యవంతంగా ఎదగాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న పోషణ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం అవసరం అన్నారు.మన పెరటి తోటల్లో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు వంటి స్థానిక ఆహార పదార్థాలు వాడటం ద్వారా అనేక పోషక లోపాలను నివారించవచ్చు. అంగన్వాడీ సిబ్బంది, ప్రజల్లో ఈ విషయంపై అవగాహన కల్పించాలి అని సూచించారు.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర మరువలేనిది. ఇంటింటికీ వెళ్లి గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించడం అభినందనీయం అన్నారు.

పోషణ మాసం ముగింపు సందర్భంగా 300 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, 50 మంది పిల్లలకు అక్షరాభ్యాసం, 50 మంది పిల్లలకు అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని సీడీపీఓలు చంద్రకళ, ప్రియాంక, సుశీల, మధులిక, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.




# బుమ్రా లేకుండా బరిలోకి టీమ్ ఇండియా

భారత్ -ఆస్ట్రేలియా మధ్య మొదటి వన్డే మ్యాచ్ అక్టోబర్ 19న పెర్త్లో జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతగా నిలిచిన తర్వాత టీమ్ ఇండియా తన మొదటి వన్డే సిరీస్ ఆడనుంది. ఇది శుభమన్ గిల్ కెప్టెన్గా మొదటి వన్డే సిరీస్ కూడా కానుంది, అదే సమయంలో విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ కూడా చర్చనీయాంశంగా మారనున్నారు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమ్ ఇండియాలో యువత మరియు అనుభవం అద్భుతమైన కలయిక ఉంది. చాలా కాలంగా రోహిత్ శర్మ మరియు శుభ్మన్ గిల్ జోడీ వన్డేలలో ఓపెనింగ్ చేస్తూ వస్తున్నారు. గిల్ ప్రస్తుతం కెప్టెన్గా ఇంగ్లాండ్తో జరిగిన టెస్ట్ మ్యాచ్లో అద్భుత ప్రదర్శన చేశాడు, అక్కడ అతను 754 పరుగులు చేశాడు. ఇప్పుడు కెప్టెన్గా తన మొదటి వన్డే సిరీస్లో కూడా అలాంటి ప్రదర్శననే ఆశిస్తున్నారు. రోహిత్ శర్మ గత కొంతకాలంగా విధ్వంసకర బ్యాటింగ్ చేస్తున్నాడు, అదే సమయంలో విరాట్ కోహ్లీ మరోసారి నంబర్-3 స్థానంలో ఆడనున్నాడు. అతను ఛాంపియన్స్ ట్రోఫీలో 54 కంటే ఎక్కువ సగటుతో 218 పరుగులు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా టాప్ స్కోరర్ (243 పరుగులు) అయిన శ్రేయాస్ అయ్యర్ నంబర్-4 స్థానంలో బాధ్యతలను నిర్వర్తించవచ్చు, అతను వన్డే జట్టుకు వైస్ కెప్టెన్ కూడా. ఐదవ స్థానంలో 56.48 సగటుతో ఉన్న కెఎల్ రాహుల్ ఈసారి కూడా నంబర్-5 బాధ్యతను స్వీకరించవచ్చు మరియు వికెట్ కీపర్ పాత్రను కూడా పోషిస్తాడు. అక్షర్ పటేల్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్తో పాటు వైట్ బాల్ మ్యాచ్లలో మంచి బ్యాటింగ్ కూడా చేశాడు. ఈ సంవత్సరం అతను ఇంగ్లాండ్తో జరిగిన వన్డే సిరీస్లో 53 సగటుతో పరుగులు చేశాడు. అదే సమయంలో, నితీష్ కుమార్ రెడ్డికి ఫాస్ట్ బౌలింగ్ ఎంపికగా %ాణ×% అరంగేట్రం చేసే అవకాశం లభించవచ్చు. అతను జట్టులో నాల్గవ ఫాస్ట్ బౌలర్ పాత్రను పోషిస్తాడు. బౌలింగ్ దాడికి మహ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తాడు. రెండో ఫాస్ట్ బౌలర్ అర్ష్దీప్ సింగ్ కావచ్చు, అతని లెఫ్ట్-ఆర్మ్ యాంగిల్ ఆస్ట్రేలియా పిచ్లపై ప్రభావవంతంగా ఉండవచ్చు, అలాగే అతని వద్ద స్వింగ్ కూడా ఉంది. మూడవ ఫాస్ట్ బౌలింగ్ స్లాట్ కోసం ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రానా మధ్య పోటీ ఉంటుంది. జట్టు ప్రధాన స్పిన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ కావచ్చు. ఈ సిరీస్లో బుమ్రా ఆడటం లేదని, ఎందుకంటే అతనికి విశ్రాంతినిచ్చారు.

# వన్డే సిరీస్ నుంచి కామెరాన్ గ్రీన్ ఔట్



భారత్ తో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందే ఆస్ట్రేలియాకు భారీ షాక్ తగిలింది. భారత్తో వన్డే సిరీస్ ప్రారంభానికి 2 రోజుల ముందు ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా సిరీస్ నుండి వైదొలిగాడు. అతడి స్థానంలో వన్డే సిరీస్ కోసం మార్నస్ లాబుషేన్ను ఆస్ట్రేలియా జట్టులోకి తీసుకున్నారు. కండరాల గాయం వల్ల కామెరూన్ గ్రీన్ భారత్తో జరిగే వన్డే సిరీస్ నుంచి వైదొలిగాడు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ప్రతిష్ఠాత్మకమైన యాషెస్ సిరీస్కు ముందు ఆస్ట్రేలియా సెలెక్టర్లు ఎలాంటి రిస్క్ తీసుకోకూడదు అనుకుంటున్నారు. క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో “కామెరాన్ గ్రీన్ కొంతకాలం పాటు రెస్ట్ తీసుకుంటాడు. ఆ తర్వాత యాషెస్ సిరీస్కు సిద్ధం కావడానికి షెఫీల్డ్ షీల్డ్ మూడో రౌండ్లో ఆడటానికి అవకాశం ఉంటుందని” ఆసీస్ మేనేజ్మెంట్ ఓ ప్రకటనలో పేర్కొంది. కామెరూన్ గ్రీన్ స్థానంలో మార్నస్ లాబుషేన్ను ఆస్ట్రేలియా వన్డే జట్టులోకి తీసుకున్నారు. గురువారం క్వీన్స్లాండ్ తరపున షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్లో 159 పరుగులు చేశాడు. దేశవాళీ సీజన్లో లాబుషేన్ కు ఇది నాల్గవ సెంచరీ. 31 ఏళ్ల లాబుషేన్ 66 అంతర్జాతీయ వన్డే మ్యాచ్లలో ఆసీస్కు ఆడాడు. ఇందులో 34.64 సగటుతో, 83.56 స్ట్రైక్ రేట్తో 1871 పరుగులు సాధించాడు. లబుషేన్ భారత్తో 15 వన్డే మ్యాచ్లు ఆడాడు, అందులో 13 ఇన్నింగ్స్లలో 474 పరుగులు చేశాడు. ఇందులో 4 అర్ధ శతకాలు ఉన్నాయి. లాబుషేన్ 2023 ప్రపంచ కప్ ఫైనల్లో భారత్పై 58 పరుగులు చేశాడు.

**భారత్ - ఆస్ట్రేలియా వన్డే సిరీస్ జట్టు**

భారత్: శుభ్మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, యశస్వి జైస్వాల్.

ఆస్ట్రేలియా: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్లెట్, కూపర్ కోనోలీ, అలెక్స్ కేరీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, మార్నస్ లాబుషేన్, జోష్ హేజిల్వుడ్, మిచెల్ ఓవెన్, మాట్ రెన్షా, ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్. మాథ్యూ కునెమాన్, జోష్ ఫిలిప్.

భారత్ – ఆస్ట్రేలియా వన్డే సిరీస్ షెడ్యూల్

మొదటి వన్డే – అక్టోబర్ 19వ తేదీన (పెర్త్)

రెండవ వన్డే – అక్టోబర్ 23వ తేదీన (అడిలైడ్)

మూడవ వన్డే – అక్టోబర్ 25వ తేదీన (సిడ్నీ)

భారత్ – ఆస్ట్రేలియా వన్డే సిరీస్లోని 3 మ్యాచ్లు భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి. ఉదయం 8:30 గంటలకు కెప్టెన్లు టాస్కు వస్తారు.

# కోహ్లీ చరిత్ర సృష్టిస్తారా?

భారతదేశ దిగ్గజ బ్యాట్స్మన్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్లో గొప్ప ఆటగాళ్ళలో ఒకరు. విరాట్ దాదాపు 7 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్లోకి తిరిగి వస్తున్నారు. కోహ్లీ అక్టోబర్ 19 నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్ల వన్డే సిరీస్లో ఆడనున్నారు. విరాట్ టెస్ట్, టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇప్పుడు అతను వన్డే ఫార్మాట్లో మాత్రమే ఆడతారు. కోహ్లీని మళ్లీ ఇండియన్ జెర్సీలో చూడటానికి అభిమానులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. అదే సమయంలో, ఆస్ట్రేలియాలో విరాట్ 4 పెద్ద రికార్డులు ఎదురు చూస్తున్నాయి. వాటిని అతను తన పేరు మీద రాసుకోనున్నారు. కుమార్ సంగాకర (14,234)ని వన్డేల్లో పరుగుల పరంగా అధిగమించి, విరాట్ కోహ్లీ వన్డే చరిత్రలో రెండో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్మన్ కావచ్చు. సంగాకర వన్డేల్లో 14,234 పరుగులు చేశాడు. అదే సమయంలో, విరాట్ ఇప్పటివరకు 14,181 పరుగులు చేశాడు. కోహ్లీ, సంగాకర కంటే కేవలం 54 పరుగులు దూరంలో ఉన్నాడు, ఇది విరాట్ ఒక పెద్ద ఇన్నింగ్స్లో సాధించగలిగే ఒక మైలురాయి. విరాట్ కోహ్లీ వన్డే మ్యాచ్లలో 1,484 ఫోర్లు కొట్టాడు. 1,500 ఫోర్లు పూర్తి చేయడానికి కేవలం 16 ఫోర్లు మాత్రమే అవసరం. ఆస్ట్రేలియాలో విరాట్ 16 ఫోర్లు కొట్టడం ద్వారా ఒక ప్రత్యేకమైన విజయాన్ని తన పేరు మీద చేసుకోవచ్చు, ఇది అతని అద్భుతమైన వన్డే కెరీర్ను చూపుతుంది. విరాట్ కోహ్లీ ప్రస్తుతం సచిన్ టెండూల్కర్ సరసన ఉన్నాడు, ఎందుకంటే ఇద్దరు దిగ్గజ బ్యాట్స్మెన్లు ఒక్కో ఫార్మాట్లో 51 సెంచరీలు సాధించారు. టెండూల్కర్ టెస్ట్ క్రికెట్లో 51 సెంచరీలు సాధించగా, కోహ్లీ వన్డేల్లో ఈ ఘనత సాధించాడు. మరో సెంచరీ సాధించడంతో, విరాట్ కోహ్లీ ఒక ఫార్మాట్లో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డును బద్దలు కొట్టి సచిన్ టెండూల్కర్ను అధిగమిస్తాడు. విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియాలో 1000 వన్డే పరుగులు చేసిన మొదటి బ్యాట్స్మన్ కావచ్చు. విరాట్ ఆస్ట్రేలియాలో ఇప్పటివరకు



18 మ్యాచ్లు ఆడాడు, ఇందులో అతను 47.17 అద్భుతమైన సగటుతో 802 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియాలో 1000 వన్డే పరుగులు పూర్తి చేయడానికి విరాట్కు 198 పరుగులు అవసరం. విరాట్ ఈ 3 మ్యాచ్ల వన్డే సిరీస్లో పరుగులు పూర్తి చేస్తారని అందరూ ఆశిస్తున్నారు.

# రిటైర్మెంట్ వారి వ్యక్తిగత నిర్ణయం..

## టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్

టీమిండియా స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆకస్మికంగా టెస్ట్ క్రికెట్కు వీడ్కోలు పలకడం అప్పట్లో అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇంగ్లండ్ పర్యటనకు ముందే ఈ ఇద్దరూ వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్కు వీడ్కోలు పలకడం అనేక సందేహాలకు దారి తీసింది. ముఖ్యంగా ఇంగ్లండ్ పర్యటనకు సిద్దంగా ఉన్నానని రోహిత్ చెప్పిన కొద్ది రోజులకే అతను ఆటకు టాటా చెప్పడం మరిన్ని అనుమానాలను రేకెత్తించింది. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూచనలతోనే ఈ ఇద్దరూ ఆట నుంచి తప్పుకున్నారనే అభిప్రాయం వ్యక్తమైంది. కానీ రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్పై ఎవరూ క్లారిటీ ఇవ్వలేదు. తాజాగా టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ను ఓ ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి ప్రశ్నించగా ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. కోహ్లీ, రోహిత్లను తాము ఇంగ్లండ్ పర్యటనలో ఆడించాలనుకున్నామని, కానీ వారే ఆటకు వీడ్కోలు పలికారని చెప్పాడు. రిటైర్మెంట్ వారి వ్యక్తిగత నిర్ణయమని, ఎవరి ఒత్తిడి లేదని స్పష్టం చేశాడు. కోహ్లీ, రోహిత్ టీమిండియాకు రెండు పిల్లర్స్. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ 2025 27 కొత్త ఎడిషన్ ప్రారంభమవుతుండటంతో యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఈ ఇద్దరూ భావించారు. రిటైర్మెంట్ వారి వ్యక్తిగత నిర్ణయం. నిజం చెప్పాలంటే ఇంగ్లండ్ పర్యటనలో అనుభవం కలిగిన కోహ్లీ, రోహిత్ ఉండాలనుకున్నాం. ఈ సిరీస్ గెలవకపోయినా శుభ్మన్ గిల్ సారథ్యంలోని యువ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు. అయితే రిటైర్మెంట్ ప్రకటించకుండా కోహ్లీ, రోహిత్లను కన్విన్స్ చేసే ప్రయత్నం చేశారా? అంటే సమాధానం చెప్పేందుకు గవాస్కర్ నిరాకరించాడు. అది సీక్రెట్ అని, చెప్పనని తెలిపాడు. ఇంగ్లండ్ పర్యటనకు 15 రోజుల ముందు ఈ సిరీస్ గురించి రోహిత్ శర్మ చేసిన పోస్ట్ గురించి ప్రస్తావించగా.. తనకు తెలియదని అగార్కర్ బదులిచ్చాడు. తాను ఆటగాళ్లతోనే మాట్లాడుతానని, సోషల్ మీడియ పోస్ట్ల గురించి తనకు తెలియదన్నాడు. రిటైర్ అయిన ఆటగాళ్ల గురించి మాట్లాడే బదులు..



ఇంగ్లండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన కనబర్చిన జట్టు గురించి మాట్లాడుదామని హితవు పలికాడు. జట్టులో పాత ఆటగాళ్లు పోయి కొత్త ప్లేయర్లు రావడం సహజమని అగార్కర్ అభిప్రాయపడ్డాడు. 'సీనియర్ ఆటగాళ్లు రిటైర్ కావడం.. యువ ఆటగాళ్లు జట్టులోకి రావడం సహజం. ఇలా జరగడం ఇదే తొలిసారి కాదు. 200 టెస్ట్ మ్యాచ్లు ఆడిన సచిన్ కూడా ఆట నుంచి తప్పుకున్నాడు. అది ఆట స్వభావం. జట్టు ప్రయోజనాలకు అనుగుణంగా మార్పు ఉండాలి. అలా చేయడమే సెలెక్టర్లుగా మా పని.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు. వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీకి ఇంకా చాలా సమయం ఉందని, ఇప్పుడే ఆ టోర్నీ గురించి మాట్లాడటం సరికాదన్నాడు. కోహ్లీ, రోహిత్లు భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించారని, ట్రోఫీలు గెలిచారని గుర్తు చేశాడు. ఆస్ట్రేలియాతో ఒక్క సిరీస్లో విఫలమైనంత మాత్రాన వారిని పక్కనపెట్టలేమని, భారీ పరుగులు చేసినా ప్రపంచకప్ గురించి ఆలోచించేది లేదని అగార్కర్ స్పష్టం చేశాడు. మహమ్మద్ షమీకి ఏదైనా సమస్య ఉంటే తనతో నేరుగా మాట్లాడవచ్చని, జట్టు ఎంపికపై అతను చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని చెప్పాడు. షమీ ఫిట్గా లేకపోవడంతోనే ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేయలేదని స్పష్టం చేశాడు. రంజీ క్రికెట్లో ఫిట్నెస్ నిరూపించుకుంటే జాతీయ జట్టులోకి తీసుకుంటామని తెలిపాడు.

# కగిసో రబాడను విడుదల చేయనున్న గుజరాత్

గుజరాత్ టైటాన్స్ జట్టులో శుభ్మాన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్, మహ్మద్ సిరాజ్, ప్రసిత్ కృష్ణ వంటి స్టార్ ఆటగాళ్లు ఉండగా, కొద్దిమంది ఆటగాళ్లను మాత్రమే మినీ వేలానికి విడుదల చేస్తారు. 2025 సీజన్లో గుజరాత్ టైటాన్స్ జట్టు పాయింట్ల పట్టికలో బెంగుళూర్, పంజాబ్, ముంబై తర్వాత నాల్గవ స్థానంలో నిలిచింది. ఆ జట్టు 2022లో ఛాంపియన్షిప్ గెలుచుకుని 2023లో ఫైనల్కు చేరుకుంది. ఈ రెండింటినీ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో గుజరాత్ ఆడింది. 2024లో శుభ్మన్ గిల్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. 2024లో గుజరాత్ ప్లేఆఫ్కు చేరుకోలేదు. 2025 సీజన్లో వారు ప్లేఆఫ్కు చేరుకున్నారు. అద్భుతమైన టాప్-ఆర్డర్, మిడిల్-ఆర్డర్ బ్యాటింగ్ ఉన్నప్పటికీ, వారు ఫాస్ట్ బౌలింగ్తో నిరాశ చెందారు. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ వంటి అద్భుతమైన భారతీయ ఫాస్ట్ బౌలర్లు ఉన్నప్పటికీ, విదేశీ బౌలర్ల అవసరం ఉంది. రబాడకు బ్యాకప్ ప్లేయర్ కూడా అవసరం. ఆ విషయంలో 2026 మినీ వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ ఈ 5 మంది ఆటగాళ్లను విడుదల చేయనుందని సమాచారం. ఆ 5 మంది ఆటగాళ్ల జాబితా ఇక్కడ ఉంది. కగిసో రబాడ గుజరాత్ టైటాన్స్ అతన్ని రూ. 9.25 కోట్లకు కొనుగోలు చేసింది. గత సీజన్లో అతను కేవలం 4 మ్యాచ్లు మాత్రమే ఆడాడు. 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. వ్యక్తిగత కారణాల వల్ల దక్షిణాఫ్రికాకు తిరిగి వచ్చినప్పుడు అతను




సంచలనం సృష్టించాడు. ఆ సమయంలో అతను డ్రగ్ కేసులో కూడా చిక్కుకున్నాడు. అతను మంచి బౌలర్ అయినప్పటికీ, అతను కాంబినేషన్లో లేడు. కాబట్టి గుజరాత్ అతన్ని విడుదల చేయవచ్చు. కరీం జనత్ గుజరాత్ అతన్ని రూ. 75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే, విదేశీ ఆటగాడి స్థానంలో అతను అవసరం లేనందున గుజరాత్ అతన్ని విడుదల చేయాలని కోరుకుంటుంది. అతని స్థానంలో విదేశీ ఆల్ రౌండర్ను కొనుగోలు చేయాలని వారు ప్లాన్ చేస్తారు. జెరాల్డ్ కోయెట్జీ గత సీజన్లో కూడా అతను పేలవమైన ప్రదర్శన కనబరిచాడు. 4 మ్యాచ్ల్లో కేవలం 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అతను తరచుగా గాయపడుతుండటం వలన గుజరాత్ అతన్ని విడుదల చేయాలని యోచిస్తోంది. గుజరాత్ అతన్ని రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేయడం గమనార్హం. ఇషాంత్ శర్మ వయసు మీద పడుతుంది. కానీ అతను ఇంకా బాగా బౌలింగ్ చేస్తున్నాడు. మరోవైపు, అతని ఫిట్నెస్ పెద్ద సమస్య అవుతుంది. అతన్ని గుజరాత్ టైటాన్స్ రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. గుజరాత్ జట్టులో ఫినిషర్లకు కొరత లేదు. అతను 5, 6 స్థానాల్లో కూడా వస్తాడు. గుజరాత్ అతన్ని రూ. 1.70 కోట్లకు కొనుగోలు చేసింది. అతన్ని జట్టులో ఉంచే బదులు, తక్కువ ధరకు బ్యాకప్ ఆటగాడిని కొనుగోలు చేయవచ్చు. గత సీజన్లో అతనికి అవకాశం రాలేదు.

# ఆకట్టుకోలేక పోయిన తెలుసు కదా.. మూవీ

'డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న సిద్ధు జొన్నలగడ్డను 'జాక్' సినిమా రిజల్ట్ నిరాశ పర్చింది. దాంతో కాస్తంత జాగ్రత్త పడుతూ 'తెలుసు కదా' మూవీని చేశాడు. నీరజ కోనను దర్శకురాలిగా పరిచయం చేస్తూ, ఈ మూవీని టీజీ విశ్వప్రసాద్, ఆయన కూతురు కృతి నిర్మించారు. వరుణ్ (సిద్ధు జొన్నలగడ్డ) ఓ అనాధ. అతని స్నేహితుడు అభి (వైవా హర్ష). ఇద్దరూ చిన్నప్పటి నుంచి కలిసే పెరుగుతారు. మొదటి నుండి తనకంటూ ఓ సొంత కుటుంబం ఉండాలని కలలుకంటూ ఉంటాడు సిద్ధు. తన ప్రమేయం లేకుండానే జరిగిన ఓ బ్రేకప్ తర్వాత బుద్ధిగా అంజలి (రాశీఖన్నా)ని పెళ్లి చేసుకుంటాడు వరుణ్. పెళ్ళి అయిన కొన్ని నెలలకే అంజలికి పిల్లలు పుట్టరనే విషయం తెలుస్తుంది. దాంతో సరోగసీ ద్వారా పిల్లలను కనాలని అనుకుంటారు. అందుకోసం రాగ కుమార్ (శ్రీనిధి శెట్టి) అనే డాక్టర్ ముందు కొస్తుంది. వరుణ్, అంజలికి తాను సరోగసీ ద్వారా బిడ్డ కంటానని చెబుతుంది. అందుకు వరుణ్ అంగీకరించాడా? వరుణ్ కూ రాగాకు ముందే పరిచయం ఉందా? ఆ పరిచయాన్ని ఎందుకు వీళ్ళిద్దరూ అంజలి దగ్గర దాచి పెట్టారు? దాని పర్యవసానం ఏమిటీ? అనేది మిగతా కథ. ముక్కోణ ప్రేమకథా చిత్రాలకు కొదవలేదు. ప్రతి యేడాది ఎన్నో అలాంటి సినిమాలు వస్తూనే ఉంటాయి. ఇది అదే తరహా రోమ్ కామ్ మూవీ అయినా... ఇందులో విషయం కాస్తంత భిన్నమైంది. ముక్కోణ ప్రేమకథ కంటే కూడా పెళ్ళైన తర్వాత ఓ యువకుడి జీవితంలో జరిగిన విచిత్రమైన సంఘటనలను బేస్ చేసుకుని సాగే కథ ఇది. కొత్తగా పెళ్ళైన ఓ జంట మధ్యలోకి సరోగసీ మదర్ గా ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ వస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయనే అంశంతో నీరజ కోన ఈ కథను రాసుకున్నారు. ఫస్ట్ హాఫ్ ఆసక్తికరంగా సాగినా... సెకండ్ హాఫ్ లో వరుణ్ నిజాన్ని బయటపెట్టిన తర్వాత మూవీ స్పీడ్ తగ్గిపోయింది. అక్కడ నుండి క్లయిమాక్స్ వరకూ లవ్ అండ్ హేట్ రిలేషన్ లోనే కథంతా సాగింది. ఈ మూడు పాత్రల్లో ఎవరికి వారు... తాము తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అనే భావనలో ఉన్నా... థియేటర్లోని ప్రేక్షకుడు మాత్రం ఎవరి పక్షానా నిలబడే పరిస్థితి ఉండదు. నాలుగు పాత్రల చుట్టూనే సినిమా అంతా సాగడం బోర్ కొట్టిస్తుంది. ద్వితీ-యార్ధంలో డ్రామాను పక్కన పెట్టేసి, డైలాగ్స్ మీద మూవీని నడిపే ప్రయత్నం చేసింది నీరజా కోన. తీవ్రమైన భావోద్వేగాలను పండించాల్సి చోట పై పై సన్నివేశాలతో సినిమా సాగిపోయింది. లైఫ్ లో చిల్ అవ్వాలనుకునే కేర్ ఫ్రీ గర్ల్ గా శ్రీనిధి శెట్టి బాగానే చేసింది. రాశీ ఖన్నా పాత్ర హుందాగానే సాగినా సెకండ్ హాఫ్ లోని ట్విస్ట్ అండ్ టర్న్ ను ఎక్స్ ప్రెస్ చేయడంలో లోటు కనిపించింది. హీరో స్నేహితుడిగా వైవా హర్ష బాగా చేశాడు. అతని పాత్రే సినిమాలో కొంత రిలీఫ్ ను ఇచ్చింది. మిగిలిన మూడు, నాలుగు పాత్రలు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయేవే... ఏ పాత్రకూ ప్రాధాన్యం లేదు.



# ఎల్లమ్మ సినిమా హీరోగా దేవిశ్రీప్రసాద్

## కోడై కూస్తున్న సోషల్ మీడియా





బలగం వేణు నిర్మించనున్న ఎల్లమ్మ సినిమాకు అరుదైన హీరో దొరికాడు. బలగం వంటి సూపర్ సక్సెస్ తర్వాత వేణు ఎల్లమ్మ అనే మరో చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తోండగా ఎడాదిన్నరగా హీరో విషయంలో తర్జన భర్జనలు జరుగుతూ ఉన్నాయి. నాని, నితిన్, శర్వానంద్, నిఖిల్, బెల్లంకొండ శ్రీనివాస్ ఇలా నలుగురైదుగురు పేర్లు తెరమీదకు వచ్చి పోవడం జరిగిపోయాయి. ఇక కథానాయుకల విషయంలోనూ సాయి పల్లవి, కీర్తి సురేశ్‌ల మధ్యే చర్చలు నడుస్తున్నట్లు వార్తలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే.. తాజాగా ఈ స్థానంలోకి సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ పేరు రావడం సినీ లవర్స్‌ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో హాల్‌చల్ చేస్తోంది. అంతేగాక ఈ సినిమాకు దేవీనే సంగీతం కూడా అందించనున్నట్లు సమాచారం.ఇప్పటికే డ్యాన్స్, నటనలోనూ దేవీకి అద్భుత ప్రతిభ ఉంది. అయితే ఈ వార్తల విషయంలో ఇప్పటివరకు అధికారిక ప్రకటన అయితే లేదు. మేకర్స్ , దర్శకుడు వేను, దిల్ రాజు, దేవీ శ్రీ ప్రసాద్ స్వయంగా స్పందిస్తే తప్ప ఈ వార్తలపై క్లారిటీ రాదు. ఇదిలాఉంటే.. కుమారి 21ఎఫ్ సినిమా సమయంలో దేవి శ్రీ ప్రసాద్‌ని నా ఎస్వీసీ బ్యానర్ లో సుకుమార్ దర్శకత్వంలో హీరోగా పరిచయం చేస్తాను అని దిల్ రాజు గతంలోనే మాట ఇచ్చాడు. కానీ దశాబ్దం గడిచినా అది ముందుకు పడలేదు. ఇప్పుడు ఈ చిత్రంతో అటు వేణు, ఇటు డీఎస్పీ ఇద్దరిని కలిపి సినిమా తీస్తే దిల్ రాజు ఇచ్చిన మాట కూడా నేరవేరినట్లే అవుతుందని టాక్ వినిపిస్తోంది. అయితే ఎల్లమ్మ సినిమా విషయంలో ఎలాంటి వార్తలు వస్తాయో ఎదురు చూడాలి.



# 650 కోట్ల వసూళ్లను దాటేసిన కాంతారా

**కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇప్పటికే ఇప్పటికే రూ.650 కోట్లను అలవోకగా దాటి బాహుబలి ది బిగినింగ్ రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం తాజాగా గదర్ 2 రికార్డును అధిగమించింది. గదర్ 2 చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.700 కోట్ల వసూళ్లను సాధించగా.. ఈ రికార్డును చెరిపివేస్తూ.. కాంతార రూ.717 కోట్లతో దూసుకుపోతుంది. దీంతో దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-20 చిత్రాల్లో కాంతార 16వ స్థానానికి ఎగబాకింది. 2025లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో రెండో ప్లేస్ దక్కించుకుంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటించగా గుల్షన్ దేవయ్య, జయరాజ్ కీలక పాత్రల్లో నటించారు.**

# సుధీర్ బాబు 'జటాధర' ట్రైలర్.. ఇది ధన పిశాచి ఆట

టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు ఎప్పుడు విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుంటారన్న విషయం తెలిసిందే. ఇప్పుడు సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ జటాధరలో యాక్ట్ చేస్తున్నారు. థ్రిల్లర్ అంశాలతో.. డివోషనల్ టచ్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు ఎప్పుడు విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుంటారన్న విషయం తెలిసిందే. ఇప్పుడు సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ జటాధరలో యాక్ట్ చేస్తున్నారు. థ్రిల్లర్ అంశాలతో.. డివోషనల్ టచ్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. గూస్ బంప్స్ తెప్పించే సీన్స్ తో ట్రైలర్ స్టార్ట్ అవ్వగా.. బ్యాక్ గ్రౌండ్ లో ఆసక్తి రేపే డైలాగ్ వచ్చింది. పూర్వం ధనాన్ని భూమిలో దాచి పెట్టి మంత్రాలతో బంధనాలు వేసేవారు. వాటిలో భయంకరమైనది పిశాచి బంధనం అంటూ బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హాను చూపించారు మేకర్స్. ఈ సినిమాతో ఆమె టాలీవుడ్ లోకి వస్తోంది. ఆ తర్వాత సుధీర్ బాబు స్టైలిష్ లుక్ లో ఎంట్రీ ఇచ్చారు. పారానార్మల్ కార్యకలాపాలను నమ్మని పారానార్మల్ పరిశోధకుడిగా కనిపించారు. ధన పిశాచి మేల్కొన్నాడని తెలుసుకుని ఆమెను ఆపడానికి మార్గాలు కనుగొనడం ప్రారంభిస్తారు. దెయ్యాలను వేటాడే హీరో.. అతడి చుట్టూ జరిగే ధన పిశాచి ఆట.. ఇదే మూవీగా తెలుస్తోంది. అయితే సుధీర్ బాబు మరోసారి తన నటనతో ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు. శివుని త్రిశూలంతో నడిచేటప్పుడు భక్తుడిగా, ఆ తర్వాత స్టైలిష్ లుక్స్ తో ఆకట్టుకున్నారు. ట్రైలర్ చివరి సీన్ తో గూస్ బంప్స్ తెప్పించారు. సోనాక్షి సిన్హా.. జటాధర మూవీలో సరికొత్త పాత్రలో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. ట్రైలర్ లోని గ్రాఫిక్స్, విజువల్స్ సూపర్ గా ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. సిల్వర్ స్క్రీన్ పై విజువల్ ఫీస్ట్ గా మూవీ ఉంటుందని అర్థమవుతోంది. రాజీవ్ రాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్లస్ పాయింట్ లా నిలిచేలా కనిపిస్తోంది. ప్రతి ఫ్రేమ్ కు కూడా ఆయన అందించిన నేపథ్య సంగీతం అదిరిపోయిందని చెప్పాలి.



# సరదాగా సాగే కథతో కె ర్యాంప్ : హీరో కిరణ్ అబ్బవరం

'ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడే దీపావళికి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ఖచ్చితంగా కుటుంబ సభ్యులందరూ కలసి చూసే చిత్రం అవుతుందని నమ్మాం. మేము అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది. నన్నూ, మా చిత్ర బృందాన్ని నమ్మండి. ఈ దీపావళి పండుగ 'కె.ర్యాంప్' తో మరింత సరదాగా ఉంటుంది. ఇకపై నా అభిమానులు గర్వపడేలా సినిమాలు చేస్తా' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. కిరణ్ హీరోగా జైన్స్ నాని తెరకెక్కించిన చిత్రమిది. యుక్తి తరేజా కథానాయిక. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బేనర్లపై రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. ఈ నెల 18న విడుదలవుతోన్న సందర్భంగా గురువారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా ఇంకా ఆయన మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో రండి కడుపుబ్బా నవ్వించి తీరుతాం అని థియేటర్‌లో ఒక్కొక్కడికి బుర్రపాడు.. గుడ్డలు జారుడే అనేలా సినిమా ఉంటుందన్నారు. టికెట్ డబ్బులు వేస్ట్ అయ్యాయనే మాట రానివ్వమని అన్నారు. జైన్స్ నాని మాట్లాడుతూ 'సినిమా ÷-లకైమాక్స్‌లో ఒక చిన్న ట్విస్ట్ ఉంటుంది. మంచి సందేశం కూడా ఉంటుంది. అన్ని వాణిజ్య హంగులతో తెరకెక్కించాం. కిరణ్ అబ్బవరం పాత్రచిత్రణ సరికొత్తగా ఉంటుంది. ఇంతకు ముందెన్నడూ చేయని పాత్రను ఈ చిత్రంలో పోషించారు. ప్రచార చిత్రాలతోనే ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. సినిమా కూడా అదే స్థాయిలో ఉంటుంది' అని చెప్పారు. రాజేశ్ దండా మాట్లాడుతూ 'ఈ సినిమాను 47 రోజుల్లో పూర్తి చేశాం. కేరళలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిత్రీకరణ చేశాం. సెట్‌లో ప్రతి రోజూ నవ్వుకున్నాం. సెట్‌లో నవ్వించిన ఏ సినిమా కూడా సక్సెస్ విషయంలో గురి తప్పలేదు. 'కె- ర్యాంప్' కూడా మంచి విజయాన్ని అందుకుంటుంది' అని ఆకాంక్షించారు. సీనియర్ నటుడు వీకే నరేశ్ మాట్లాడుతూ 'ఈ సినిమా చూసిన తర్వాత అందరూ మహేశ్ బాబు, అల్లు అర్జున్, నాని తర్వాత కిరణ్ పేరే చెబుతారు. చేతన్ భరద్వాజ్ మంచి సంగీతం అందించారు. భవిష్యత్తులో జైన్స్ నాని పెద్ద దర్శకుడు అవుతాడు' అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు విజయ్ కనకమేడల, వీఐ ఆనంద్, రామ్ అబ్బరాజు, సుబ్బు, నటుడు సాయికుమార్, హీరోయిన్లు విమలా రామన్, కామ్నా జెఠ్మలానీ, సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ పాల్గొన్నారు.




Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# కలలకు బందీగా మారిన జీవితం!?

గొప్ప విద్య, మంచి కొలువు అంటే జీవితానికి అన్నీ సమకూరినట్టే అనే భ్రమలో మన యువతరం ఉంది. కానీ వాస్తవంగా, అధిక వేతనాలు అందుకుంటున్న యువ నిపుణులే వేగంగా మానసిక ఆందోళనతో సతమతమవుతున్నారు. "నాకు అస్సలు తీరిక లేదు" అనే మాట కార్పొరేట్ వర్గాలలో ఒక గౌరవ ముద్రగా మారింది. అత్యధిక ధనం ఉన్నప్పటికీ, నిశ్శబ్దంగా ఏకాంతాన్ని కోల్పోతున్న ఈ పరిస్థితిని 'బంగారు పంజరం' అని పిలవక తప్పదు. చైనాలోని '996' (పని విధానం), జపాన్‌లోని 'కరోషి' (అధిక పనిభారం వల్ల మరణం) వంటి విషాదాలు భారత కార్పొరేట్ రంగంలో గుట్టుగా విస్తరిస్తున్నాయి. ప్రతిభకు, శ్రమకు విలువ ఇస్తున్న చోట, మానవత్వానికి విలువ కొరవడినప్పుడు, ఈ పోరాటం కేవలం పని గడువులతోనే కాదు, మన జీవిత లక్ష్యాలతోనూ మొదలవుతుంది. ఈ విషపూరిత వాతావరణం మానసిక ఒత్తిడిని పెంచి, ఉద్యోగిని డబ్బు దాస్యంలో బంధిస్తోంది.


- ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్.
9640466464

## కార్పొరేట్‌తో కరిగిపోయిన ఇంటి హద్దులు

ఇంటి నుండే పని విధానం.. సౌకర్యాన్ని ఇస్తుందని అనుకున్నా, స్వేచ్ఛను హరించివేసింది. కార్యాలయం, ఇల్లు అనే భౌతిక సరిహద్దులు పూర్తిగా చెరిగిపోయాయి. ఒక ఉన్నతాధికారి అర్ధరాత్రి పంపే సందేశం, ఉద్యోగి కుటుంబంతో గడపాల్సిన శాంతి కాలాన్ని క్షణాల్లో నాశనం చేస్తుంది. పరిశోధనల ప్రకారం, ఇంటి నుండి పనిచేసే ఉద్యోగులు సగటున 2 నుంచి 3 గంటలు ఎక్కువ పనిచేస్తున్నారు. ఈ ఒత్తిడి, అధిక పని భారానికి ప్రభుత్వం లేదా సంస్థల నుండి పరిష్కారం వస్తుందని ఎదురుచూడటం అర్థరహితం. అందుకే, ప్రతి ఉద్యోగి తన 'స్వీయ-రక్షణ' గురించి తప్పక ఆలోచించాలి. రాత్రి 9 గంటల తర్వాత ఆఫీసుకు సంబంధించిన సందేశాలను చూడకపోవడం, వారాంతాల్లో ఒక రోజు పూర్తిగా సాంకేతిక దూరంగా (ఫోన్లు, కంప్యూటర్లు వాడకపోవడం) ఉండటం వంటి కఠినమైన హద్దులను మీరే గీసుకోవాలి. సంతోషంగా ఉన్న ఉద్యోగి, ఒత్తిడిలో ఉన్న ఉద్యోగి కంటే 21 శాతం ఎక్కువ ఉత్పాదకతను ఇస్తారన్న నిజాన్ని సంస్థలు గుర్తించాలి.

## బానిస సంకెళ్లు తెంచండి!

మీరు మీ సంస్థ పనులకు ఎంత సమయం, శక్తిని కేటాయిస్తున్నారో, మీ వ్యక్తిగత జీవిత లక్ష్యాలకు కూడా అంతే శక్తిని కేటాయించండి. మీరు కార్యాలయంలో ఇతరులకు నాయకులు కావచ్చు, కానీ మీ ఆరోగ్యానికి, ఆనందానికి నిజమైన నాయకులు, యజమానులు మీరే. మీ జీవితం ఎంతో విలువైనది. ఏ కంపెనీ, ఏ జీతం కూడా మీ శాశ్వత సంతోషాన్ని కొనలేదు. అందుకే, నేటి నుండే మీ సరిహద్దులను గీయండి, మీ ఆసక్తిని అనుసరించండి మరియు అత్యంత ముఖ్యమైన బాధ్యత.. మీ మీద మీకు బాధ్యత వహించడం తీసుకోండి. చాలా ఆలస్యం కాకముందే, ఈ 'బంగారు పంజరం' సంకెళ్లను తెంచుకొని, నిజమైన స్వేచ్ఛ వైపు ధైర్యంగా అడుగులు వేయండి.



## అలసటను జయించే ఆత్మశక్తి!

తీవ్రమైన అలసటను జయించడానికి ఉన్న ఏకైక మార్గం మన నిజమైన అభిరుచిని కనుగొనడం. ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత హర్ష భోగ్లే తన ఉన్నత విద్య తర్వాత కూడా, ఎక్కువ వేతనాల ఉద్యోగాన్ని వదిలి, తన ఇష్టమైన వ్యాఖ్యానం వైపు వచ్చారు. ఇష్టమైన రంగంలోకి ప్రవేశించడానికి ఎప్పుడూ పెద్ద సాహసం చేయాల్సిన పనిలేదు. ప్రస్తుత ఆదాయానికి భద్రత కల్పిస్తూనే, అభిరుచికి సంబంధించిన పనిని అదనపు ప్రయత్నాలుగా మొదలుపెట్టాలి. చేసే పని మీకు ఆనందాన్ని ఇస్తే, కష్టపడటం అనేది ప్రయాణం అవుతుంది. అదే పని మీకు భయాన్ని ఇస్తే, కష్టపడటం అనేది శిక్ష అవుతుంది. మనకు నచ్చిన రంగంలో పనిచేస్తే, మనం డబ్బు కోసం పనిచేస్తున్నట్లు అనిపించదు. ఈ ఆత్మ సంతృప్తే తీవ్రమైన అలసటను శాశ్వతంగా దూరం చేస్తుంది.





# వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ అక్టోబర్17( సమయం న్యూస్):** గురువారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి వర్షాకాలం పట్టణంలో వరద నీరు నిల్వ ఉండకుండా చేపట్టవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భవిష్యత్తులో వరద నీరు నిల్వ ఉండకుండా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వర్షాకాలానికి మునుపే నాళాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారం, తొలిగించినట్లు తెలిపారు. అవసరమైన చోట డ్రైనేజీల మరమ్మత్తులు చేపడతామని అన్నారు. వరద నీటి నియంత్రణకు అవసరమైతే నూతన నిర్మాణాలు చేపడతామని అన్నారు. పట్టణంలో వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించామని, ఆయా ప్రాంతాలలో ఇకముందు వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి, వరదనీరు చేరి, నిల్వ ఉండటం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు రోడ్లపై నిల్వనుండకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగ్గా నిర్వహించాలని తెలిపారు. వరద నీటి నిల్వ నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇరిగేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థి వృతిపై విచారణ

**హుస్నాబాద్ అక్టోబె17( సమయం న్యూస్):** హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సనాదుల వివేక్ ఈ నెల 7న పాఠశాల ఆవరణలో అనుమానాస్పదంగా మృతి చెందగా, శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు మరియు సభ్యులు పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘటనపై జిల్లా కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) తో కలిసి ఏసీపీ సంబంధిత అధికారులు మరియు బాధిత తల్లితండ్రులను, తరగతి విద్యార్థులను విచారించారు. అనంతరం ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు మీడియాతో మాట్లాడుతూ, విచారణ నడుస్తుందని, పూర్తి నివేదిక ఇవ్వడానికి ఒక నెల రోజుల సమయం పడుతుందని, అదేవిధంగా సంఘటన స్థలాన్ని కలెక్టర్, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని, అదేవిధంగా అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, విచారణ అనంతరం దోషులను నిర్ధారించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు.

# పిల్లలలో లోపపోషణ నివారణకు పటిష్ట చర్యలు

**శుక్రవారం సభలో ప్రభుత్వ సేవల పర్యవేక్షణ**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ అక్టోబర్17( సమయ్యం న్యూస్):** పిల్లలలో లోప పోషణ నివారణకు ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం, శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య కేంద్రం అంగన్వాడీ సేవలను పర్యవేక్షిస్తామని తెలిపారు. శుక్రవారం సభలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. మహిళల్లో రక్తహీనతను గుర్తించి వారికి ఐరన్ మాత్రలు అందించడం, సరైన పోషకాహారం సూచించడం ద్వారా జిల్లాలో రక్తహీనత గుర్తించిన మహిళల్లో 35 శాతం వరకు సాధారణ స్థితికి చేరుకున్నారని తెలిపారు. శుక్రవారం సభలో ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవల గురించి తెలియజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీలో పిల్లల చదువుపైనే మాత్రమే కాకుండా వారి పోషణ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపుతారని అన్నారు. పిల్లల బరువు ఎత్తులను పర్యవేక్షిస్తూ, పోషణ లోపం లేకుండా చూస్తామని అన్నారు. అవసరమైన పిల్లలను ఎన్ఆర్సి సెంటర్ కు రిఫర్ చేసి సాధారణ బరువుకు తీసుకువస్తామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీల్లో విటమిన్ గార్డెన్ల ద్వారా కూరగాయల సేద్యం చేస్తూ వాటిని మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నామని అన్నారు. కిషోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీలతోపాటు బాలింతలు కూడా ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 45 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అన్ని మందులు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ సరఫరాలో నాణ్యత ఉంటుందని అన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పోషణపై మాత్రమే శ్రద్ధ పెడుతూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. మహిళల సంక్షేమం, ఆరోగ్యం గురించి జిల్లా కలెక్టర్ ఆలోచించి శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు చేస్తోందనిఆర్థిక సాధికారత సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రం చెందుతుందన్న ముఖ్యమంత్రి సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళతామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గర్భిణీలకు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సాంప్రదాయ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో గంగాధర తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ రాము, సిడిపిఓ నర్సింగరాణి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఐసీడిఎస్ సూపర్వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



# ట్రైబల్ మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలన

**ఆదిలాబాద్ అక్టోబర్17( సమయం న్యూస్):** నార్నూర్ ఎంపీడీవో కార్యాలయ సమీపంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం, లైబ్రరీ పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం భవనం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భవన నిర్మాణంలో స్థానిక శిల్ప కళా వైభవాన్ని ప్రతిఫలించేలా డిజైన్ చేయాలని, పర్యాటకులను ఆకర్షించేలా మ్యూజియం నిర్మాణం ఉండాలని తెలిపారు. లైబ్రరీలో గిరిజన చరిత్ర, సాహిత్యం, భాషలపై ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. లైబ్రరీ ద్వారా విద్యార్థులు, పరిశోధకులకు ఉపయోగపడే వనరులను సమకూర్చే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రతిరోజు పనుల ప్రగతిని పర్యవేక్షించాలని, పనుల నాణ్యత పై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (%ణ=ణూ%) రవీందర్, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.